TELTEL/2015/66279
రంగారెడ్డి సంపుటి: 08 సంచిక :280 ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ తేది: బుధవారం 10-01-2024 పేజీలు:4 వెల: 2.00

# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

### అరాచకానికి అడ్డుకట్ట వేస్తా: పరిటాల శ్రీరామ్

శ్రీ సత్యసాయి జిల్లా, కొందరు వైసీపీ నేతలు తనకు ఓటు వేయకపోతే చంపేస్తామని దుష్ప్రచారం చేస్తున్నారని ధర్మవరం టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు.తను చేపట్టిన పాదయాత్ర ముగింపు సందర్భంగా బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ...తనను వచ్చే ఎన్నికల్లో గెలిపిస్తే ధర్మవరంలో అరాచకానికి అడ్డుకట్ట వేసి ప్రశాంత వాతావరణంలో ప్రజలు వ్యాపారాలు చేసుకునే విధంగా చేస్తానని తెలిపారు. ధర్మవరంలో ఏ కాలనీలో చూసినా సమస్యలు పలకరిస్తున్నాయన్నారు. గుడ్ మార్నింగ్ పేరుతో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేసింది ఏమీ లేదన్నారు. ధర్మవరంలో హ్యాండ్ లూమ్ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. కాపాడుకోకపోతే మనుగడే ఉండదని పరిటాల శ్రీరామ్ చెప్పారు. ధర్మవరానికి గుండెలాంటి చేనేత కార్మికుని ఆదుకునే విధంగా తన తొలి అడుగు ఉంటుందని చెప్పారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా పట్టు చీరల తయారీని చేపట్టి కార్మికులకు లాభసాటిగా మారుస్తామన్నారు. ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుల పిల్లలను ఆదుకోవడానికి వారి ద్వారానే ఒక కమిటీ ఏర్పాటు

## కవితకు కోపమొచ్చింది...



హైదరాబాద్,పార్లమెంటు ఎన్నికలపై బీఆర్ఎస్ లో వరుసగా సమీక్షలు జరుగుతున్నాయి. పార్టీ ఆఫీసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీయార్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమీక్షల్లో రాబోయే ఎన్నికల్లో గెలుపు వ్యూహాలపై చర్చలు జరుగుతున్నాయి. పనిలోపనిగా మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపైన కూడా పోస్టుమార్టం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే పార్టీలోని గొడవలన్నీ బయటపడుతున్నాయి. ప్రజావ్యతిరేకతను మూటగట్టుకున్న మంత్రులు, ఎంఎల్ఏకే కేసీయార్ మళ్లీ టికెట్లు ఇవ్వటమే ఓటమికి ప్రధాన కారణమని కొందరన్నారు. ద్వితీయశ్రేణి నేతలు, క్యాడర్ ను మంత్రులు, ఎంఎల్ఏలు పట్టించుకోకపోవటమే కారణమని ఇంకొందరన్నారు. నిజానికి పై రెండు కారణాలు కూడా వాస్తవమే. అయితే పై రెండు కారణాలకు భిన్నంగా కల్వకుంట్ల కవిత చేసిన ఆరోపణలు ఇపుడు వైరల్ గా మారాయి. నిజామాబాద్ పార్లమెంటు సీటులోని వ్యవహారాలపై సమీక్ష జరిగింది. ఈ సమావేశంలో కవిత ఫుల్ మాట్లాడుతు ఎంఎల్ఏలు, మాజీ ఎమ్మెల్యేలపై ఫైర్ అయ్యారు. పార్టీ ఓటమికి ఎంఎల్ఏలు, మాజీలే కారణమని ధ్వజమెత్తారు. ఎంఎల్సీగా ఉన్న తననే పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల నేతలు, క్యాడర్ ను కలవనీయకుండా ఎంఏలు, మాజీలు అడ్డుకున్నారని. నిజామాబాద్ నియోజకవర్గం ఇప్పటికే ఉండాలని అనుకున్న ద్వితీయ శ్రేణిపుడు నేతలు, క్యాడర్ సహకారం అందకుండా కొందరు అడ్డుకున్నట్లు ఆమె చెప్పటమే ఆశ్చర్యంగా ఉంది. అసలామె చెప్పింది నిజమే అనే అనుమానాలు కూడా పెరిగిపోతున్నాయి. కవితంటే మామూలు ఎంఎల్సీ కాదు. స్వయాన కేసీయార్ కూతురు. తండ్రిని చూసుకునే ఆమె విచ్చలవిడిగా అధికారాలను అనుభవించారనే ఆరోపణలకు కొదవలేదు. పైగా ఆమెమీ మెతక కూడా కాదు. చాలా స్పీడుగా దూసుకుపోయే మనిషి. ఇలాంటి కవితను కలవనీయకుండా ద్వితీయశ్రేణ నేతలు, క్యాడర్ను ఎవరు అడ్డుకోగలరు ? అనే సందేహాలు పెరిగిపోతున్నాయి. ఎంఎల్ఏలు ద్వితీయశ్రేణి నేతలు, క్యాడర్ను పట్టించుకోలేదని కవిత. తననే కొందరు పార్టీలో ఇబ్బంది పెట్టినపుడు ఇక నేతలు, క్యాడర్ తో ఎలా వ్యవహరిస్తారో అర్థంచేసుకోవచ్చన్నారు. కవిత ఇపుడు చేసిన ఆరోపణలు, వ్యాఖ్యలే పార్టీలో హాట్ టాపిక్‌గా మారాయి.

## మేడిగడ్డ పునర్ నిర్మాణానికి పటిష్టమైన చర్యలు.. నెలాఖరు లోగా డైమండ్ కట్టింగ్..

హైదరాబాద్,మేడిగడ్డ బ్యారేజీ కుంగిన పియర్స్ స్థానంలో కొత్త పియర్స్ తోపాటుగా మూడు క్రెస్ట్ గేట్ల నిర్మాణంపై ప్రభుత్వందృష్టి సారించింది. కుంగిన 20,21,19 పియర్లను పూర్తిగా తొలగించి వాటిస్థానంలో నూతన పియర్లను నిర్మించేందుకు ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. అయితే కుంగిన పియర్ల స్థానంలో కొత్తవి నిర్మించాలంటే ప్రస్తుతం ఉన్న వీటిని పార్తి స్థాయిలో నిలవరించగలిగితేనే సాధ్యంగా భావించి కాఫర్ డ్యాం నిర్మాణం పనులను ఎల్ అండ్ టీ వేగవంతం చేసింది.మరో వారం రోజుల్లోగా కాఫర్ డ్యాం నిర్మాణం పూర్తి కావస్తుండతో మిగతా పనుల ప్రణాళికను రాష్ట్ర నీటి పారుదల శాఖ సిద్ధంచేస్తోంది. అయితే కాఫర్ డ్యాం 400 చదరపు గజాల పొడుగు వెడల్పుతో కుంగిన పియర్లకు ముందు నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణం పూర్తి అయితే 5 పియర్ల దగ్గర నీటి నిలవరింపు జరుగుతోంది. అనంతరం కుంగిన పిల్లర్లతో పాటు మరో రెండు పిల్లర్ల దగ్గర భూసార పరీక్షలు నిర్వహించి నూతన నిర్మాణాన్ని ప్రారంభించనున్నట్లు నీటి పారుదల శాఖ అధికారులు చెప్పారు.ప్రస్తుతం మేడిగడ్డ బ్యారేజీకి 85 పియర్లు, 84 గేట్లు ఉండగా ఇందులో ఇందులో 20వ పియర్ మీటర్లు 25 సెంటిమీటర్లు కుంగి పోగా 19,21 పియర్లు ఒకమీటరు కుంగి పోయింది. అయితే ఈ పియర్లతో పాటుగా మూడు క్రెస్టర్ గేట్లు మీటరు వరకు క్రమేణ కుంగినట్లు నీటిపారుదల శాఖ నిపుణులు అంచనావేయడంతో పియర్లతో పాటుగా క్రెస్ట్ గేట్లను కూడా పునర్ నిర్మించాలని ఈఎన్సీ మురళీధర్ రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటికే నివేదికలు సమర్పించారు. అయితే ఈ రెండు పనులకు సుమారు రూ. 500 నుంచి రూ. 600 కోట్ల వరకు అంచనావ్యయం కానున్నట్లు నీటిపారుదల అంచనావేసింది.ప్రస్తుతం కాఫర్ డ్యాం, పిల్లర్ల పునర్ నిర్మాణానికి అంగీకరించిన ఎల్ అండ్ టీ క్లస్టర్ గేట్ల పునర్ నిర్మాణం పై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కాఫర్ డ్యామ్ పూర్తి అయిన అనంతరం ఇంజనీరింగ్ నిపుణులు కేంద్ర డ్యాం సేఫ్టీ అథారిటీ నిపుణులతో కలిసి భూసార పరీక్షలు, ఇంజనీరింగ్ వైఫల్యాలపైశాస్త్రీయ అధ్యయనం చేయనున్నారు. అయితే పనుల్లో వేగం పెంచితేనే వేసవిలోగా మేడిగడ్డ పునర్ నిర్మాణం జరిగి రాబోయో వర్షకాలంలో నీటి నిల్వచేసే అవకాశాలున్నాయని ఇంజనీరింగ్ నిపుణులు



అంచనా వేస్తున్నారు.

నెలాఖరు లోగా డైమండ్ కట్టింగ్..

కుంగిన మేడిగడ్డ పియర్లను పునర్ నిర్మించని పక్షంలో ఏడవ బ్లాక్ లోని 10 పిల్లర్ల పై ప్రభావం పడే అవకాశాలున్నాయని ఇంజనీరింగ్ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మొదట పియర్లను పూర్తి స్థాయిలో తెలగించి భూగర్భ పరిశోధనలు చేసిన అనంతరం పటిష్టమైన పునాదులపై తిరిగి పియర్లను, క్రెస్ట్ గేట్లను నిర్మించాల్సి ఉంది. పియర్ల నిర్మాణానికి సుమారు రూ. 600 కోట్లు అవసరం కాగా పిల్లర్లను డైమండ్ కట్టింగ్ ద్వారా కూల్చి వేసేందుకు మరో రూ.50 కోట్ల కు పైగా ఖర్చు అయ్యే అవకాశాలున్నాయి.అయితే బ్లాస్టింగ్ ద్వారా కూల్చితే మిగతా పియర్లతో పాటుగా గేట్లకు ప్రమాదం ఏర్పడే అవకాశాలుండటంతో డైమండ్ కట్టింగ్ కు నిపుణులు అంగీకరించారు. డైమండ్ కట్టింగ్ కు జర్మనీ, చైనా కంపెనీలు పోటీపడగా దేశంలోని హిల్తి ఇండియా ప్రైవేటు కంపనీ లిమిటెడ్ కంపెనీకి నీటిపారుదల శాఖ పనులు అప్పగించింది. 25 మీటర్ల ఎత్తులో ఉన్న ఈ పియర్ల పై మొదటి భారీ యంత్రాలను ఏర్పాటుచేసి చక్రాకారంలోని డైమండ్ కట్టింగ్ బ్లేడ్ తో మీటర్లు వైశల్యాం తో ముక్కలు ముక్కలుగా కట్టింగ్ చేస్తారు. ఈ కట్టింగ్ కు సుమారు 50 మంది నిపుణులు, భారీ యంత్రాలు, సుమారు 15 రోజుల సమయం పట్టనున్నట్లు ఇంజనీరింగ్ నిపుణులు అంచనావేశారు. నిర్ధిష్ట సమయంలో పనులు పూర్తి అయి నిర్మాణాలు జరిగితే ఫిబ్రవరి నాటికి మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ జరగనున్నట్లు నిపుణులు అంచనావేస్తున్నారు.

## తమిళనాడు డిప్యూటీ సీఎంగా ఉదయనిధి స్టాలిన్..?

చెన్నై: తమిళనాడు ఉపముఖ్యమంత్రిగా ఉదయనిధి స్టాలిన్ నియమితులు కానున్నారా. సీఎం స్టాలిన్ తన కుమారుడిని ఉన్నత పదవిలో కూర్చోబెట్టడానికి మార్గం సుగమం చేస్తున్నారా.. అంటే అవుననే అంటున్నాయి రాజకీయ వర్గాలు. ఫిబ్రవరిలో సీఎం స్టాలిన్ విదేశీ పర్యటకు వెళ్తున్నారని.. ఈ నేపథ్యంలో జనవరి చివరి వారంలో ఉదయనిధికి డిప్యూటీ సీఎంగా బాధ్యతలు అప్పగిస్తారని జాతీయ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతున్నది.ఉదయ నిధి ప్రస్తుతం స్టాలిన్ కేబినెట్‌లో క్రీడా శాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నారు. అయితే జనవరి 21న సేలంలో జరగనున్న పార్టీ యూత్ వింగ్ సమావేశం అనంతరం ఆయనను ఉపముఖ్యమంత్రిగా నియమిస్తూ ప్రకటన వెలువడే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. అయితే మీడియాలో జరుగుతున్న ఈ ప్రచారంపై డీఎంకే సంస్థాగత వ్యవహార కార్యదర్శి ఎలంగోవన్ స్పందించారు. ఆ వార్తలను కొట్టిపారేయలేమని.. కానీ తుదినిర్ణయం మాత్రం సీఎం స్టాలిన్‌దే అని స్పష్టం చేశారు. ఇప్పటికే పార్టీ వ్యవహారాల్లో ఉదయనిధి చురుగ్గా పాల్గొంటున్నారని చెప్పారు. అందువల్ల ఆయనను డిప్యూటీ సీఎం చేయడంలో తప్పేమీ లేదన్నారు. అయితే డిప్యూటీ వార్తలను ఉదయనిధి కొట్టిపారేశారు. అవన్నీ వట్టి పుకార్లేనని, ముఖ్యమంత్రి మాత్రమే దానిపై నిర్ణయం తీసుకుంటారని వెల్లడించారు. కాగా, 2026లో ఉదయనిధి స్టాలిన్ ముఖ్యమంత్రి అవుతారని ఆ పార్టీ నేతలు



భావిస్తున్నారు.సంవత్సర కాలంగా ఈ ప్రచారం జరుగుతున్నదని ప్రతిపక్ష అన్నా డీఎంకే నేతలు అంటున్నారు. ఆ వార్తలను కొట్టిపారేయలేమని, అదంతా నిజమేనని చెప్పారు. గత ఎన్నికల్లో ఆయనకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు.. ప్రస్తుతం మంత్రిగా కొనసాగుతున్నారు. తర్వాత ముఖ్యమంత్రిని చేస్తారు. 2026లో ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఉంటారని అన్నాడీఎంకే అధికార ప్రతినిధి కోవై సత్యన్ అన్నారు. డీఎంకే కుటుంబ పార్టీ అనడానికి దీనికిమించిన పెద్ద ఉదాహరణ ఏమీ ఉండదని విమర్శించారు.

## జిల్లాల పర్యటనకు సిద్ధమవుతున్న సీఎం రేవంత్..



హైదరాబాద్,పాలనలో తనదైన మార్క్ చూపిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి పార్టీ అధ్యక్షునిగానూ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నాడు. ఓవైపు ప్రజాపాలన అందిస్తునే.. మరోవైపు పార్టీని మరింత బలంగా పటిష్టపరిచేందుకు సిద్ధమవుతున్నారు. త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటేందుకు వ్యూహాలకు పదును పెడుతోంది. అందులో భాగంగానే సీఎం, పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారు. తాజాగా మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ఐదు జిల్లాల ఇంచార్జ్ మంత్రులు, ఎమ్మెల్యేలతో ఆయన సమావేశమయ్యారు. సోమవారం జిల్లాల వారీగా ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, మహబూబ్ నగర్, హైదరాబాద్ నేతలతో సమావేశమయ్యారు.ఇక ఈ నెల 26 తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాల పర్యటనకు వెళ్లనున్నారు. ఈ నెలలోనే ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలోతొలి సభ నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నారు. గతంలో పీసీసీ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టగానే ఇంద్రవెల్లిలో భారీ సభ నిర్వహించారు. ఇప్పుడు కూడా అదే సెంటిమెంట్‌తో ఇంద్రవెల్లి సభతో పార్లమెంట్ ఎన్నికల సమరశంఖం పూరించనున్నారు. ఇంద్రవెల్లిలో అమరుల స్మారక స్మృతివనం నిర్మాణానికి శంకుస్థాపన చేయాలని.. అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదిలాబాద్ నేతలకు సూచించారు.జనవరి 26 తర్వాత ఎమ్మెల్యేలకు, పార్టీ నేతలకు అందుబాటులో ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నారు. వారంలో రెండు మూడు రోజులైనా రోజుకు మూడుగంటల పాటు ఎమ్మెల్యేలను కలవాలని ఫిక్స్ అయినట్టు తెలుస్తోంది. మొత్తంగా పార్లమెంట్ ఎన్నికల్లో రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని నేతలకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఇంచార్జ్ మినిస్టర్లు.. గెలిచిన, ఓడిన ఎమ్మెల్యేలను కలుపుకుని వెళ్లాలని సూచించారు. టార్గెట్ 14 పెట్టుకుంటేనే కనీసం 12 స్థానాల్లో గెలుస్తామని.. ఆ దిశగా వర్కవుట్ చేయాలని క్లియర్‌కట్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు.

## పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించండి..



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇన్ని అక్రమాలు జరిగిన సందర్భమే లేదని, తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితులు చూడలేదని తెలుగుదేశం అధినేత, మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన సీఈసీ బృందాన్ని జనసేన అధినేత పవన్ కల్యాణ్, చంద్రబాబు కలిశారు. అనంతరం చంద్రబాబు జనసేనాని పవన్ తో కలసి మీడియాతో మాట్లాడుతూ%ూ% ఏపీలో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యే పరిస్థితి నెలకొందని, చరిత్రలో ఎక్కడా జరగని అక్రమాలు ఏపీలో జరుగుతున్నాయని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఎవ్వరినీ వదిలిపెట్టమని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తామని, అవసరమైతే అక్రమాలపై కోర్టుకు కూడా వెళ్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.సచివాలయ వాలంటీర్స్‌తో ఎన్నికలు నడపాలని వైసీపీ చూస్తోందన్నారు. తెలంగాణలో ఎన్నికలు సజావుగా జరిగాయన్నారు. అయితే ఎన్నికల విషయంలో తాము ఎక్కడా కాంప్రమైజ్ కామని ఎలక్షన్ కమిషన్ మాట ఇచ్చిందన్నారు. ఒక్క దొంగ ఓటు ఉన్నా.. ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకుపోతామని చంద్రబాబు స్పష్టం చేశారు. తామిచ్చిన ఫిర్యాదులపై కొన్ని చర్యలు తీసుకున్నామని కమిటీ చెప్పిందన్నారు.పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ఏపీలో ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా జరగాలని సీఈసీ నిర్ణయం తీసుకుందన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు అన్ని అంశాలు సీఈసీకి దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. చంద్రగిరిలో దాదాపు లక్షకు పైగా దొంగ ఓట్లు నమోదైన విషయాన్ని పవన్ కళ్యాణ్ గుర్తు చేశారు. ఈ దొంగ ఓట్లలో కొన్నింటిని ఆమోదించారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక అక్రమ కేసులు పెరిగిపోయాయని ఆయన ఆరోపించారు. దొంగ ఓట్లపై చర్యలు తీసుకోవాలని సీఈసీకి ఫిర్యాదు చేసినట్టుగా తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ విషయమై కేంద్ర ఎన్నికల సంఘం కూడ చర్యలు తీసుకుంటుందని విశ్వసిస్తున్నట్టుగా పవన్ కళ్యాణ్ తెలిపారు.మూడు దఫాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు ఎన్నికల నిర్వహణ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సీఈసీ దృష్టికి తెచ్చారన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు దిగజారిపోయాయన్నారు. రెండు నెలలముందే పోలీసులను మార్చి నోటిఫికేషన్ సమయానికి వాళ్లు తిరిగివచ్చేలా ప్లాన్ చేశారని, వాలంటీర్లను ఎన్నికల విధులకు దూరం పెట్టమని సీఈసీని కోరామన్నారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరుగుతాయని ఎన్నికల సంఘం తమకు హామీ ఇచ్చిందని జనసేనాని వెల్లడించారు.

## ఈసారికి బీజేపీతో కలిపి వెళదాం...

## కేసీఆర్ పై కొత్త ఒత్తిడి?

హైదరాబాద్,ఓటమి మహా చెడ్డది. ఎంతతోడిన్నైనా సరే.. పలుచన చేస్తుంది. ఇప్పుడు అలాంటి అనుభవాన్ని గులాబీ సారు సరికొత్తగా ఎదుర్కొంటున్నారా? అంటే అవునని చెబుతున్నారు. నిజమే.. ఎప్పుడూ లేని రీతిలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు సలహాలు.. సూచనలే కాదు.. ఒత్తిడి కూడా తెస్తున్న వైనం ఆ పార్టీ ముఖ్య నేతల మధ్య హాట్ టాపిక్ గా మారింది. అధినేత ఎదుట కూర్చునేందుకు సైతం సంశయించే కుటుంబ సభ్యులు సైతం ఈ మధ్యన వచ్చే లోక్ సభ ఎన్నికల్లో ఏం చేయాలన్న దానిపై కేసీఆర్ కు సూచనల మీద సూచనలు చేస్తున్నారట. పార్లమెంటు ఎన్నికల వేళ.. మీకు పరిమితుల గురించి ఆలోచించి వేయాలన్న మాటను పదే పదే చెబుతున్నట్లుగా కేసీఆర్ చూపిస్తున్నారు. ఓవైపై ఎమ్మెల్సీ కవితపై ఈడీ కేసు.. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో మోడీ సర్కారు మరోసారి అధికారంలోకి వస్తుందన్న సంకేతాలు స్పష్టమవుతున్న వైనం.. మరోవైపు విపక్ష పార్టీగా ఎన్నికలను ఎదుర్కొనే తొలి సందర్భం. అయితే.. గులాబీ సారు ఆలోచనలు వేరుగా ఉన్నాయి. ఇంతకాలం బాహాటంగా వ్యతిరేకించి.. ఇప్పుడు కలిసిపోతే విశ్వసనీయతకు ప్రమాదంగా మారుతుందని.. తర్వాత కాలంలో పార్టీ ఉనికికి కొత్త కష్టం వస్తుందన్న వాదనతో పాటు.. వ్యక్తిగతంగా బీజేపీతో కలిసి వెళ్లే విషయంలో కేసీఆర్ కు అస్సలు ఇష్టం లేదంటున్నారు. విస్తృతంగా తర్జనభర్జనలు జరుగుతున్నట్లు చెబుతున్నారు. గతంలో ఎప్పుడూ ఎదురుచూసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. విపక్షంలో ఉండి కొట్లాటడం.. అది కూడా తెలంగాణ సాధన కోసమే తప్పించుకుంది. అధికారంలో ఉన్న పదేళ్లలో తెలంగాణ ప్రగతి కోసం ఓటు వేయాలని అడిగిన గులాబీ పార్టీ.. ఈ లోక్ సభ ఎన్నికల్లో తమకు



ఓటు వేయడానికి కనీస కారణాలు చెప్పాల్సిన పరిస్థితి ఆ పార్టీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. అందుకే.. బీజేపీతో కలిసి వెళితే.. పొత్తుల్లో బాగంగా తక్కువలో నాలుగైదు సీట్లలో తమ ఉనికిని చాటుకున్న వాదన వినిపిస్తోంది. అందుకు భిన్నంగా ఒంటరిగా వెళితే.. తమ పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతుందన్న అభిప్రాయాన్ని గులాబీ బాస్ ముందు పెట్టగా.. ఆయన మాత్రం ససేమిరా అంటున్న వైఖరితో.. ఇప్పుడెలా ముందుకు వెళ్లాలన్నది ముఖ్యనేతల మాటగా మారిందంటున్నారు. దీంతో.. కేసీఆర్ పై ఒత్తిడి తెస్తున్న తీరు.. ఆయనకు ఇబ్బందికరంగా మారిందని అంటున్నారు. ఏమైనా.. ఇలాంటి అనుభవం కేసీఆర్ కు కొత్తదిగా చెప్పక తప్పదు.

## తెలంగాణలో పలుచోట్ల ఐటీ సోదాలు

హైదరాబాద్,హైదరాబాద్‌లో మరోసారి ఐటీ సోదాలు కలకలం రేపుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు పలు కంపెనీలు, వ్యక్తులపై సోదాలు నిర్వహించిన ఐటీ అధికారులు గత కొద్దికాలంగా సైలెంట్‌గా ఉన్నారు. అయితే తాజాగా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఐటీ సోదాలు జరుగుతున్నాయి. హైదరాబాద్‌తో పాటు రాయదుర్గం, మొయినాబాద్, కోకాపేటలో ఐటీ రైడ్స్ కొనసాగుతున్నాయి. ఒక ఫార్మా కంపెనీపై దాడులు నిర్వహిస్తున్నారు. ఐటీ అధికారులు ఉదయం నుంచి 9 చోట్ల సోదాలు చేస్తున్నారు.



## సంపాదకీయం

బుధవారం 10-01-2024

# ఉల్ఫా 'శాంతి'ంచినట్టేనా?

ఈశాన్య రాష్ట్రమైన అస్సాం చరిత్రలో పరిణామం చోటుచేసుకున్నది. యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అస్సాం (యూఎల్ఎఫ్ఏ–ఉల్ఫా), కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య శాంతి ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం ఉల్ఫా తీవ్రవాదులు ఆయుధాలను వదిలేసి జనజీవన స్రవంతిలో కలిసిపోయి ఈశాన్య భారతంలో శాంతిభద్రతల స్థాపనకు సహకరించాలి. ఈ ఒప్పందాన్ని అతిపెద్ద విజయంగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చెప్పుకొన్నారు. చర్చలకు అనుకూలంగా ఉన్న అరబింద రాజ్‌ఖోవా మాత్రమే ఒప్పందం చేసిందన్న వర్గం మరిచిపోకూడదు. పరేశ్ బారువా బ్లాక్‌ని ఉల్ఫా–ఇండిపెండెంట్ వర్గం ఇంకా ఉనికిలోనే ఉందన్న పరిశీలన గుర్తెరగాలి. అయితే ఏదేమైనప్పటికీ ఈశాన్య భారత్‌లో శాంతి దిశగా ముందడుగు పడిందనే చెప్పాలి. ఉల్ఫా తీవ్రవాదం అనేది ఒక్క అస్సాం తీవ్రవాదానికి సంబంధించిన సమస్య కాదు. మొత్తం ఈశాన్య భారతంపై దీని ప్రభావం ఉంది. సార్వభౌమాధికార అస్సాం లక్ష్యంగా 1979లో ఏర్పాటైన ఉల్ఫా ఒకానొక సమయంలో ఈశాన్య భారత్‌తో పాటు ఆ చుట్టుపక్కల దేశాల్లోనూ కార్యకలాపాలను నిర్వహించింది. మయన్మార్, భూటాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, పాకిస్థాన్‌లో శిబిరాలతో అప్పట్లో ఉల్ఫా ఓ వెలుగు వెలిగింది. అయితే శ్రీలంకలో లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం (ఎల్‌టీటీఈ) పతనం, భూటాన్‌లోని శిబిరాలను తొలగించాలని ఆ దేశంపై ఒత్తిళ్లు, బంగ్లాదేశ్‌లో భారత్‌కు అనుకూలంగా వ్యవహరించే షేక్ హసీనా ప్రభుత్వం రాకతో ఉల్ఫాకు గడ్డు పరిస్థితులు ప్రారంభమయ్యాయి. ఏండ్ల పాటు జరిగిన అణచివేత కారణంగా ఉల్ఫా క్రమంగా పట్టు కోల్పోయింది. దీంతో శాంతి చర్చల దిశగా అడుగులు వేయకతప్పలేదు. 1992లో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావుతో ఆరుగురు ఉల్ఫా ప్రతినిధుల బృందం చర్చలను ప్రారంభించింది. అయితే వీటిని ఉల్ఫా జనరల్ కౌన్సిల్ తిరస్కరించడంతో అప్పట్లో జరిగిన చర్చలు అటకెక్కాయి. అనంతరం 2005, 2008, 2011లోనూ పలుమార్లు చర్చలు జరిగాయి. అయితే రాజ్‌ఖోవా 2012లో మొదలై.. 12 ఏండ్ల పాటు సాగిన సుదీర్ఘ చర్చల పర్వం కొలిక్కి రావడంతో తాజాగా శాంతి ఒప్పందం కుదిరింది. ఈ చర్చలను వ్యతిరేకించిన పరేశ్ బారువా ఉల్ఫా–(ఇండిపెండెంట్) పేరుతో సొంత కుంపటి పెట్టుకున్న విషయం తెలిసిందే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు– ఉల్ఫా మధ్య కుదిరిన ఒప్పందం.. ఆయుధాల ప్రకారం ప్రభుత్వానికి అప్పగించడం, శిబిరాల రద్దు, ఉల్ఫా తీవ్రవాదులకు నగదు చెల్లింపులు తదితర అంశాలున్నాయి. రాష్ట్ర అభివృద్ధికి స్పెషల్ ప్యాకేజ్, ఐఐఎం ఏర్పాటు, రైలు తయారీ కర్మాగారం, అంతర్జాతీయ కల్చర్ సెంటర్, స్పోర్ట్స్ కాంప్లెక్సులు, రోడ్డు కనెక్టివిటీ తదితర ప్రాజెక్టులు చేపట్టాలని శాంతి ఒప్పందంలో ఉన్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఒప్పందాన్ని గొప్పగా అభివర్ణిస్తున్నప్పటికీ.. దీనిపై విమర్శలు వస్తున్నాయి. ఓవైపు ప్రతిపక్షాలు, మరోవైపు సోషల్‌మీడియా వేదికగా సామాన్యులు విమర్శల వర్షం కురిపిస్తున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో కేంద్ర ప్రభుత్వం దీన్ని తెరపైకి తీసుకొచ్చిందని ప్రతిపక్షాలు అంటున్నాయి. మణిపూర్ అల్లర్ల కారణంగా ఈశాన్యంలో ప్రభ కోల్పోయిన బీజేపీ.. ఏదో సాధించామని చెప్పుకోవడానికి శాంతి ఒప్పందాన్ని మమ అనిపించిందనే విమర్శలూ ఉన్నాయి. ఒప్పందంలో చేర్చిన పలు అంశాలను కూడా వారు లేవనెత్తుతున్నారు. అస్సాం అభివృద్ధికి పలు ప్రాజెక్టుల కేటాయింపును ఒప్పందంలో చేర్చటాన్ని ప్రతిపక్ష నేతలు తప్పుబడుతున్నారు. 'మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వాల బాధ్యత. దాని కోసం ఒప్పందం చేసుకోవాలా?' అని ప్రతిపక్షాలతో పాటు సోషల్ మీడియాలోనూ విమర్శలు వస్తున్నాయి. ఓబీసీలోని పలు సామాజికవర్గాలకు ఎస్టీ హెూదా కల్పించే హామీని ఇందులో చేర్చకపోవడాన్ని విపక్ష కాంగ్రెస్ నేత దేబబ్రత సైకియా గుర్తుచేశారు. ఎన్‌ఆర్‌సీ గురించి అందులో ప్రస్తావించడాన్ని ఆయన తప్పుబట్టారు. ఈ విమర్శల కారణంగానే ఉల్ఫా నేతలు ఒప్పందం అనంతరం మీడియా ముందుకొచ్చి వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఈశాన్య భారతం మొదటి నుంచి ఒప్పందాలకు వేదిక. ఈ ప్రాంతంలో అనేక ఒప్పందాలు జరిగినప్పటికీ మిజో, బోడో ఒప్పందాలు మాత్రమే పూర్తి స్థాయిలో విజయవంతమయ్యాయి. తాజాగా జరిగిన ఒప్పందం ప్రభావం మిగతా గ్రూపులపై కూడా పడుతుంది. సాధారణంగా ఏదైనా ఒప్పందం జరిగినప్పుడు.. దాన్ని వ్యతిరేకిస్తున్న వర్గం విడిపోయి మరో కుంపటి పెట్టుకోవటం సహజం. ఈ సమయంలో వారు తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించాలని కోరుకుంటారు. ఇక్కడ కూడా అదే జరిగే అవకాశం లేకపోలేదు. ప్రస్తుత ఒప్పందాన్ని సరైన రీతిలో అమలు చేయకపోతే.. మళ్లీ ఉల్ఫా తీవ్రవాదులు ఆయుధాలు చేపట్టే ప్రమాదం ఉన్నది. ఒప్పందంలోని డిమాండ్ల అమలును పర్యవేక్షించేందుకు ఓ కమిటీని నియమిస్తామని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చెప్పినప్పటికీ, అది అనుకున్నంత సులువు కాదనే చెప్పాలి. ఎందుకంటే ఒప్పందం చేసుకున్నంత సులువు కాదు, దాన్ని అమలు చేయడం. కేంద్ర, రాష్ట్ర పాలకులు దీనిపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉన్నది. పైగా సార్వత్రిక ఎన్నికల వేళ పురుడుపోసుకున్న ఈ ఒప్పందంలోని అంశాలను ఆ తర్వాత పక్కనపెడితే.. సమస్య మళ్లీ మొదటికొస్తుంది. పరేశ్ బారువా నేతృత్వంలోని మరో వర్గం ఇంకా ఉనికిలోనే ఉన్నది. మయన్మార్‌లో శిబిరాలు నిర్వహిస్తున్న ఆ వర్గం తమ ఆధిపత్యాన్ని చాటేందుకు ప్రయత్నించే అవకాశం ఉన్నది. రాజకీయ లబ్ధి కోసమే ఒప్పందం జరిగిందా? అనే అనుమానాలు అందరి మదిని తొలుస్తున్న వేళ.. అందరి అనుమానాలను పటాపంచలు చేస్తూ ఈశాన్య భారత దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వాలు పనిచేయాల్సిన అవసరం ఉన్నది.

# అంగన్‌వాడీలపై 'ఎస్మా' అప్రజాస్వామికం

అమరావతి,పాలకులందరూ ఒక చెట్టు కర్రలే. ఆ కర్రలతో వాయించడమే వారికి తెలిసిన విద్య. కాకపోతే ఒక్కసారి సన్నాయి వాయించి, అసలు సమయం వచ్చినప్పుడు ప్రజల వీపులు వాయిస్తారు. అన్ని ముసుగులు ఉద్యమాల కాలంలోనే తొలగిపోతాయి. బాంధవుళ్లు అన్న నోళ్ళే ఒళ్ళు బలిసిందా అని ఫీంకరిస్తారు. సమ్మెలు ఆపుతారా, అణచివేయమంటారా అని గాండ్రిస్తారు. ఉడత ఊపులకే ఉద్యమాలు భయపడితే ఈ మాత్రం స్వేచ్ఛ, ఈ మాత్రం హక్కులు శ్రమజీవులకు దక్కేవి కాదన్నది చరిత్ర చెబుతున్న సత్యం. ఇందిరమ్మ కాలం నాటి 'ఎస్మా' చట్టం ఈ అన్న రాజ్యంలో మరోసారి ఆంధ్ర రాష్ట్రంలో అమలులోకి వచ్చింది. దేశ చరిత్రలో అత్యంత భయానక చీకటి రోజులుగా నిలవడానికి కారణమై, చెత్తబుట్టలో మూలుగుతున్న 'ఎస్మా' చట్టాన్ని ముఖ్యమంత్రి మరోసారి బూజుదులిపి అంగన్‌వాడీలపై ప్రయోగించి నాటి రోత చరిత్రకు వారసుడుగా నిలవదలిచారా! 26 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలపై 'ఎస్మా' (అత్యవసర సర్వీసుల నిర్వహణ చట్టం) ఆయుధాన్ని జీవో నెంబర్ 2 ద్వారా ఎవరిని సంతృప్తి పరచడానికి? ఏం సాధించడానికి? బ్రహ్మాస్త్రం ఉందో లేదో తెలియదు, ఒకవైళ ఉంటే పిచుకుల మీద ప్రయోగిస్తే ఏం జరుగుతుందో కూడా మనకు తెలియదు. కానీ బలమైన సర్పం చలి చీమల చేత చిక్కి చావడం మాత్రం నిత్య అనుభవమే. పాలకుల అణచివేత ఉన్నచోటల్లా ఉద్యమ కెరటాలు లేస్తూనే ఉంటాయి. ఇది చరిత్ర నేర్పుతున్న సత్యం. అధికార మదాంధకారంలో విర్రవీగిన నేతలకు చరిత్రలో ఏ గతి పట్టిందో ఎస్మా పాలకులు గుర్తుంచుకోవాలి. కనీస వేతనం ఇవ్వండి, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించండి అని ఇన్నేళ్ళుగా అంగన్వాడీలు అడుగుతుంటే...'మీ సేవ స్వచ్ఛందం' అని చెప్పిన పాలకులకు 25 రోజుల సమ్మె తర్వాత వీరి సేవ అత్యవసరమని గుర్తుకు వచ్చింది. ప్రభుత్వ ఉద్యోగులు కానీ స్వచ్ఛంద సేవకులమైన మా మీద ఎస్మా ఎలా ప్రయోగిస్తారు అని అంగన్‌వాడీ కార్మికులు అడుగుతున్న ప్రశ్నకు ఇప్పుడు పాలకులు జవాబు చెప్పాలి. తనను అన్యాయంగా, అక్రమంగా జైల్లో పెట్టారని సానుభూతి పవనాల కోసం నిత్యం పరితపించే ముఖ్యమంత్రి నేడు అంగన్‌వాడీల మీద ఎస్మా పెట్టడం ఏం న్యాయమో, ఏం సక్రమమో ఆంధ్ర ప్రజలకు చెప్పాలి. అంగన్‌వాడీలపై ఎస్మా చట్టాన్ని ఉపయోగించిన రాష్ట్ర ప్రభుత్వం సమ్మెను నిషేధించడంతో పాటు వారి వేతనాలకు కోత విధించింది.

అంగన్‌వాడీల సమ్మె ఎందుకు?

సమాన పనికి సమాన వేతనం అందించిన 2016లో సుప్రీంకోర్టు చెప్పింది. అంగన్‌వాడీల నియామకంలో కాంట్రాక్టర్లు, ఏజెంట్ల మధ్యవర్తులు ఎవరూ లేరు. ప్రభుత్వమే నియమిస్తుంది. ప్రభుత్వమే పని చేయిస్తుంది. అందువల్ల సుప్రీంకోర్టు తీర్పు వీరికి వర్తిస్తుంది. దీని ప్రకారం సాధారణ ఉద్యోగుల్లో చిట్టచివరన ఉన్న వారికి చెల్లించే కనీస వేతనం, డి.ఇ., ఇతర అలవెన్సులు కలిపి రూ. 26 వేలు ఇవ్వాలి. వాస్తవంగా కార్మికులకు పి.ఎఫ్., ఐ.ఎస్.ఐ., పెన్షన్ అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత. ఇవి ఏపీ అంగన్‌వాడీలకు అమలు కావడం లేదు. అయినా నేడు అంగన్‌వాడీలు అడుగుతున్నదేమిటి? తెలంగాణ రాష్ట్రంలో అంగన్‌వాడీలకు ఇచ్చే వేతనం కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇవ్వమని. ఇలా ఇస్తామని ఎవరు చెప్పారు? స్వయానా నేటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చెప్పి నాలుగు సంవత్సరాల ఎనిమిది నెలలు పూర్తయింది. ప్రస్తుతం తెలంగాణలో ఇస్తున్న వేతనాల కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇవ్వమని వారు అడుగుతున్నారు. అలా కాదు. మేము అధికారంలోకి వచ్చినప్పుడు ఎంత వేతనం ఉంటే దానిపై వెయ్యి ఇస్తామన్నామని మంత్రి గారు సెలవిస్తున్నారు. అలాగే, మీరు అధికారంలోకి వచ్చిన నాడు సరుకుల ధరలు, ఇంటి బడుగులు, బస్సు చార్జీలు, పిల్లల చదువుల ఫీజులు, ఆసుపత్రుల వైద్యం ఫీజు ఎంత ఉంటె అంతకే ఇవ్వండి. వేతనం పెంచమని మేము అడగమని అంగన్‌వాడీలు అంటున్నారు. ఇప్పుడు చెప్పండి మాట తప్పింది ఎవరు? మడమ తిప్పింది ఎవరు? ముఖ్యమంత్రి హామీలు, అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పులు అమలు




చేయమని అడిగానా...చట్టబద్ధంగా, అత్యంత ప్రజాస్వామిక శిక్షణలో విజ్ఞప్తులు, ఆందోళనలు చేసినా...చలించక, అనివార్యంగా సమ్మె చేసే పరిస్థితులను సృష్టించిన పాలకులు నేడు అంగన్‌వాడీలను నేరస్థులుగా చూస్తారా? ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్‌వాడీల ఉద్యమాలను బలపరచిన పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత అణచివేయాలని చూడడం పాలకుల ద్వంద్వనీతికి నిదర్శనం.

'ఎస్మా' చట్టం అంటే?

'ఎస్మా' అనేది భారత పార్లమెంట్ చట్టం. అత్యవసర సేవలకు అంతరాయం కలుగకుండా కేంద్రం లేదా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక సందర్భాలలో అమలు చేయడానికి రూపొందించబడిన చట్టం ఇది. పేరుకు ఏం చెప్పినా సమ్మెలను, కార్మిక ఉద్యమాలను అణచివేయడానికి పాలకులు తయారు చేసుకున్న అస్త్రం ఇది. 1968లో రూపొందించబడిన ఈ చట్టం 1971, 1981, 1985, 1990, 2013లలో పలు మార్పులు చేయబడ్డాయి. ఈ చట్టం ప్రకారం నిర్దేశించబడిన రంగం లేదా ప్రాంతంలో కనీసం ఆరు నెలల పాటు సమ్మెలు చేయడానికి వీలుండదు. ఒకవేళ సమ్మె చేస్తే వారెంట్ లేకుండానే అరెస్టు చేయవచ్చు. సమ్మెలో పాల్గొంటున్న వారితో పాటు, వారిని ప్రోత్సహించే పేరుతో ఎవరినైనా నిర్బంధించవచ్చు. తనకు ఎదురులేదని భావించిన ఇందిరా గాంధీ సర్కారు 1971లో ఈ చట్టాన్ని ఉపయోగించి 16 సంస్థల్లో కార్మికుల సమ్మెలను దేశంలో నిషేధించింది. రైల్వే కార్మికులపై ఎస్మా, నాసా చట్టాలను అమలు చేసి వారి సమ్మెను క్రూరంగా అణచివేయాలని చూసింది. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు పెరగడంతో దేశం మొత్తం ఎమర్జెన్సీని విధించింది. నియంతగా వ్యవహరించింది. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఆమె పార్టీనే కాదు, ఆమె కూడా ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ఆనాడు పోరాడిన కార్మికులు కోల్పోయిన హక్కులను, ఉద్యోగాలను తిరిగి సాధించుకొని చరిత్రలో నిలిచిపోయారు. మన రాష్ట్రంలో కూడా విద్యుత్, ఆర్టీసీ కార్మికులు సమ్మెలు చేసిన సమయంలో నాటి ప్రభుత్వం ఈ ఎస్మాను ప్రయోగించింది. పోలీసుల ద్వారా శిబిరాలను తొలగించారు. ప్రదర్శనలను నిషేధించింది. చివరకు కార్మిక ఉద్యమానికి తలొంచి చర్చలు జరిపి ఆయా రంగాల కార్మికుల డిమాండ్లను పరిష్కరించాల్సి వచ్చింది. మన జీవిత కాలంలోనే నరేంద్ర మోడీ చరిత్రమైన రైతాంగ ఉద్యమాన్ని ఎంతగా అణచిపెట్టాలని చూశారో, ఎన్ని రకాలుగా దుష్ప్రచారం చేశారో చూశాం. చివరకు జరిగింది ఏమిటి, దేశ ప్రజలకు ఆ ప్రధానే క్షమాపణ చెప్పుకోవలసి వచ్చింది. అదే ఉద్యమాల బలం. దాన్ని గుర్తించి నిరాకరిస్తే ఆ పాలకుల గతే ఈ ప్రభుత్వానికీ పడుతుంది. ఉడత ఊపులతో, తాటాకు చప్పుళ్లతో కార్మిక వర్గాన్ని భయపెట్టి లొంగదీసుకోవాలనుకోవడం పాలకుల దుర్నీతి. పాలకులు ఎవరైనా వారి బుద్ధి కార్మిక, కష్టజీవులను అణచివేయడమే. అందుకు వైసిపి మినహాయింపు కాదని రుజువైంది. నేడు అంగన్‌వాడీలు, రేపు ఎవరైనా ఈ చట్టానికి గురికావలసి వస్తుంది. అందుకే ఎస్మా చట్ట ప్రయోగానికి వ్యతిరేకంగా, తమ డిమాండ్ల సాధనకు పోరాడుతున్న అంగన్‌వాడీ, మున్సిపల్, ఎస్ఎస్ఎ కార్మికులకు అండగా నిలవడం ప్రజాతంత్రవాదులందరి కర్తవ్యం.

# 50మంది కరసేవకుల కుటుంబాలకు ఆహ్వానం

అయోధ్య,అయోధ్య రామజన్మభూమిలో మరో రెండు వారాల్లో రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠ జరగనుంది. దేశంలోనే గాక విదేశాల్లో ఉన్న ప్రముఖులకు శ్రీరామ్ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్ట్ ఆహ్వానిస్తోంది. ఒక్కొక్కరికి స్వయంగా ఇన్విటేషన్ కార్డు అందజేస్తోంది. అయోధ్య రామజన్మభూమిలో మరో రెండు వారాల్లో రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠ జరగనుంది. దేశంలోనే గాక విదేశాల్లో ఉన్న ప్రముఖులకు శ్రీరామ్ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్ట్ ఆహ్వానిస్తోంది. ఒక్కొక్కరికి స్వయంగా ఇన్విటేషన్ కార్డు అందజేస్తోంది. తీర్థ్ క్షేత్ర ట్రస్ట్‌తోపాటు ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ ప్రతినిధులు కూడా ఆహ్వాన ప్రక్రియలో పాల్గొంటున్నారు. రామాలయ నిర్మాణం కోసం వివాదాస్పద కట్టడం కూల్చివేసే క్రమంలో చనిపోయిన 50 మంది కర సేవకుల కుటుంబాలను ఆహ్వానించారు. ఆహ్వానాలు అందుకున్న వారిలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే , ఆ పార్టీ అగ్రనేత సోనియా గాంధీకి ఆహ్వాన పత్రిక అందజేశారు. దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లి , బాలీవుడ్ సూపర్ స్టార్ అమితాబ్ బచ్చన్, ప్రముఖ పారిశ్రామిక వేత్తలు ముఖేశ్ అంబానీ, గౌతమ్ అదానీలకు ఆహ్వాన పత్రికను స్వయంగా అందజేశారు. ప్రతీ ఒక్కరికి తమ ప్రతినిధులు పత్రిక ఇస్తున్నారని.. పోస్టల్, కొరియర్ ద్వారా పంపడం లేదని ట్రస్ట్ సభ్యులు స్పష్టంచేశారు. కళా రంగంలో ఉన్న ప్రతీ ఒక్కరికీ ఆహ్వాన పత్రిక అందజేస్తున్నామని పేర్కొన్నారు. దేశంలోనే కాకుండా విదేశాల్లో ఉన్న 50 మంది అతిథుల ను కూడా ఇన్వైట్ చేశామని చెబుతున్నారు. విదేశాల్లో ఉన్న తమ ప్రతినిధులకు కార్డ్స్ పంపించామని.. వారు అక్కడ గెస్టులను కలిసి ఆహ్వానించారని ఒక ప్రకటనలో తెలిపారు. ఇక్బాల్ అన్సారీకి ఇదివరకే పత్రికను అందజేశారు. రామాయణం టీవీ సీరియల్‌లో రాముడు, సీతాదేవిగా నటించిన నటినటులు అరుణ్ గోవిల్, దీపిక చీకిలియాలాకు కూడా ఆహ్వాక పత్రిక అందజేశారు. దేశంలో ఉన్న కొందరు న్యాయమూర్తులు, శాస్త్రవేత్తలు, రచయితలకు ఇన్వైట్ చేశామని పేర్కొన్నారు. హిందీ, ఇంగ్లీష్ భాషల్లో ముద్రించిన ఆహ్వాన పత్రిక బుక్ లెట్ మాదిరిగా ఉంది. తెరవగానే రామ మందిరం, రాముడి ఫొటో ఉంది. మిగతా ప్రతుల్లో రామాలయ నిర్మాణం కోసం పాటుపడ్డ వారి జీవిత చరిత్ర రాసి ఉంది.

# బీజేపీ వద్దు!

అమరావతి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిజెపితో పొత్తు పెట్టుకునే విషయం మీద తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పెద్దగా ఆసక్తి చూపుతున్నట్లు కనబడటం లేదు. పొత్తులో భాగంగా పవన్ కల్యాణ్ నాయకత్వంలోని జనసేన తో సీట్ల సర్దుబాటు దాదాపుగా కొలిక్కి వచ్చింది. జనసేనకు పాతిక అసెంబ్లీ , రెండు లోకసభ స్థానాల కేటాయింపునకు ఒప్పందం కుదిరినట్లు వార్తలు వినవస్తున్నాయి. ఈ తరుణంలో బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి తాము తెలుగుదేశం, జనసేన కూటమితో కలిసే ఎన్నికలకు వెడతామని ప్రకటించడం ఏపీ రాజకీయాలను ఒక కుదుపు కుదిపినట్లయ్యింది. తెలుగుదేశం, జనసేన మధ్య సీట్ల సర్దుబాటు కూడా దాదాపుగా పూర్తయిన తరువాత పురందేశ్వరి చేసిన ప్రకటనను తెలుగుదేశం పెద్దగా పట్టించుకున్నట్లు కనిపించడం లేదు. అదీ కాక ఒక వైపు పురందేశ్వరి పొత్తు అని గట్టిగా చెబుతుంటే, కొందరు నేతలు మాత్రం పొత్తు ప్రతిపాదన తెలుగుదేశం నుంచే రావాలంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. అంతే కాకుండా బీజేపీ నాయకులు కొందరు పొత్తులో అత్యధిక స్థానాలను డిమాండ్ చేస్తూ ప్రకటనలు గుప్పిస్తున్నారు. ఏపీలో బీజేపీకి ఉన్న బలం కానీ, ఓటు స్టేక్ కానీ దాదాపు శూన్యం అని చెప్పవలసి ఉంటుంది. ఆ విషయం బీజేపీకి కూడా స్పష్టంగా తెలుసు. ఇక ఇప్పుడు ఈ పరిస్థితుల్లో బీజేపీని క లుపుకుంటే మైనారిటీ ఓట్లు దూరమయ్యే అవకాశాలున్నాయని తెలుగుదేశం కనిపిస్తోంది. బీజేపీ పొత్తులో లేకుండా అన్ని స్థానాలలోనూ పోటీ చేసినా ఆ పార్టీ ఒక్కటంటే ఒక్క ప్రభుత్వ వ్యతిరేక ఓటును కూడా చీల్చే అవకాశాలు లేవన్నది పరిశీలకుల విశ్లేషణ. కేవలం తెలుగుదేశం అధికారంలో ఉంది, మరో సారి కేంద్రం అధికారం చేపట్టే అవకాశం ఉంది. అందుకే బీజేపీని కలుపుకు పోయే విషయంలో చంద్రబాబు పునరాలోచనలోపడ్డారని తెలుగుదేశం వర్గాల ద్వారానే చూపిస్తున్నారు. మొదట బీజేపీతో పొత్తు కోసం చంద్రబాబు సానుకూలంగానే ఉన్నారు. సానుకూలంగా ఉన్నారనే కంటే పొత్తు ఉంటే బెటర్ అన్న అభిప్రాయాన్ని కూడా వ్యక్తం చేశారని చెప్పొచ్చు. అందుకే బీజేపీతో తనకు విభేదాలు లేవనీ, గతంలో అంటే ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం అధికారంలో ఉన్న ఎన్డీయే నుంచి బయటకు వచ్చేయడానికి విభజన చట్టంలోని హామీల అమలులో తీవ్ర జాప్యమే కారణమని కూడా స్పష్టం చేశారు. అయితే ఇప్పుడు బీజేపీతో పొత్తు పక్కన పెట్టి తెలుగుదేశం, జనసేన మరింత బలోపేతం అయ్యి, సమన్వయంతో పార్టీల ఓట్ల బదలాయింపు జరిగేలా చూసుకోవడంపైనే దృష్టి పెట్టారు. మరో వైపు జనసేనాని కూడా మోడీ ఆశీస్సులు ఉన్నాయని ఓ వంక అంటూనే ఆ పార్టీ నిర్ణయం వచ్చే వరకూ వేచి ఉండకుండా తెలుగుదేశంతో పొత్తు ప్రకటించడమే కాకుండా సీట్ల సర్దుబాటు కూడా అయిపోయింది. అంటే వచ్చే ఎన్నికలలో బీజేపీతో పొత్తు లేకుండానే, అంటే ఆ పార్టీతో సీట్ల సర్దుబాటునే ఎన్నికలకు వెళ్లడానికి తెలుగుదేశం, జనసేన దాదాపుగా నిర్ణయానికి వచ్చేశాయని చెప్పవచ్చు. అయితే జాతీయ పార్టీ, పైగా అధకారంలో ఉన్నమన్న దర్పంతో బీజేపీ ఒక వైపు పొత్తుకు తహతహలాడుతూనే విడిచి సాము చేసిన చందంగా సీట్లు కోరుతోంది. పార్టీ రాష్ట్ర మాత్రం సీట్ల విషయంలో పట్టువిడుపులు ప్రదర్శించాలని, రాష్ట్రంలో పార్టీ బలానికి తగినట్లుగా ఒకటి రెండు స్థానాలతో సంతృప్తి చెంది పొత్తు కుదుర్చుకోవాలని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే జనసేన నాయకుడు నాదె మనోహర్ , బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భేటీలో ఇరువురి మధ్య పొత్తు విషయంలో జరిగిన చర్చలు. పైకి బీజేపీ ఇన్ని స్థానాలు, అన్ని స్థానాలూ అని డాంబికంగా ప్రకటనలు చేస్తున్నా.. 2014 ఎన్నికలలో పొత్తుల్లో భాగంగా తెలుగుదేశంపార్టీకి పది అసెంబ్లీ స్థానాలు ఇస్తే చాలని చెబుతున్నట్లు. అయితే లోక్ సభ స్థానాల విషయంలో మాత్రం ఒకింత గట్టిగా పట్టుబడుతున్నట్లు చెబుతున్నారు. అరకు, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, రాజంపేట, హిందూపూర్ లోకసభ స్థానాలను కేటాయించాలని బీజేపీ పట్టుబడుతున్నట్లు సమాచారం. పది అసెంబ్లీ స్థానాలు బీజేపీకి కేటాయించే పరిస్థితి లేదని తెలుగుదేశం వర్గాలు చెబుతున్నాయి. 2014 అన్ని స్థానాలు కేటాయించడానికి తెలుగుదేశం అంగీకరించడానికి కారణం అప్పట్లో జనసేన ఎన్నికల బరిలో లేదు. బయట నుంచి మద్దతు ఇచ్చింది. ఇప్పుడలా కాదు. ఆ పార్టీ పొత్తులో భాగస్వామి. పైగా బీజేపీ కంటే ఎన్నో రెట్లు ప్రజాబలమే కాకుండా ఓటు బ్యాంకు కూడా ఉన్న పార్టీ. ఈ పరిస్థితుల్లో బీజేపీ కనీసం ఒక శాతం ఓటు లేని పది స్థానాలు కేటాయించే పరిస్థితి తెలుగుదేశం పార్టీకి ఉండదు. అందుకే బీజేపీతో సీట్ల విషయంలో బేరసారాలు ఆడటం ఆ పార్టీని పొత్తుకు దూరంగా ఉంచడమే మేలని చంద్రబాబు కంటే ఎక్కువగా చూస్తున్నారని పరిశీలకులు సైతం విశ్లేషిస్తున్నారు. అన్నిటికీ మించి వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లో చేరి ఏపీ రాజకీయాలలో చురుకుగా వ్యవహరించనుండటం కూడా బీజేపీతో పొత్తు

# దెబ్బమీద దెబ్బ.. వైసీపీకి బిగ్ షాక్..



అమరావతి,అధికార వైసీపీలో ఎమ్మెల్యేల మార్పు చేర్పులు కలకలం రేపుతోంది. ఈ క్రమంలో వసంత క్రిష్ణ ప్రసాద్ కూడా పార్టీ వీడనున్నట్టు తెలుస్తోంది. ఆయన తీవ్ర అసంతృప్తిలో ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే ఆయన టీడీపీలో చేరాలనుకుంటున్నట్లు గాసిప్స్ వస్తున్నాయి. వైపీపీలో మార్పులు, చేర్పులతో దాదాపు 82 మంది ఎమ్మెల్యేలు తమ ప్రస్తుత నియోజకవర్గాల నుంచి మారుతున్నారు. ఇదే పార్టీలో గందరగోళానికి దారి తీస్తోంది. ఈ మార్పుల క్రమంలోనే వసంత కృష్ణ ప్రసాద్‌కు తాడేపల్లి నుండి ఆహ్వానం అందింది. క్యాంపు కార్యాలయానికి హాజరుకావాలని కోరారు. అయితే.. ఆయన ఈ ఆహ్వానాన్ని తిరస్కరించారని, 2024 ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆసక్తి లేదని పార్టీ కార్యాలయానికి తెలియజేసినట్లు పార్టీ వర్గాల సమాచారం.

తాడేపల్లికి వెళ్లడానికి విముఖత..

తాడేపల్లికి వెళ్లడానికి వసంతకృష్ణ ప్రసాద్ విముఖత చూపించడానికి కారణం, టిక్కెట్ నిరాకరించే అవకాశం ఉండొచ్చనే అనుమానమేనని, ఒకవేళ అదే జరిగితే అవమానంగా ఉంటుందని ఈ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. 2024లో పోటీ చేయకూడదని ఆయన తీసుకున్న నిర్ణయంతో దీన్నుండి తప్పించుకోవాలని చూస్తున్నట్టు అర్థమవుతుంది. ఇక.. 2019 ఎన్నికలలో అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి దేవినేని ఉమాను ఓడించడం ద్వారా ప్రాధాన్యం సంతరించుకున్న వసంత కృష్ణ ప్రసాద్ కొంతకాలంగా అసంతృప్తితో ఉన్నారు. ముఖ్యంగా మంత్రి జోగి రమేష్ వసంత నియోజకవర్గంలో వేలు పెడుతుండడంతో అసంతృప్తితో ఉన్నారని తెలుస్తోంది. రాబోయే 2024 ఎన్నికలలో మైలవరం టికెట్ కోసం జోగి రమేష్ పోటీలో ఉండడం కూడా మరో కారణంగా విశ్లేషకులు చెబుతున్నారు.

టీడీపీలో చేరతారనే ఊహాగానాలు..

వసంత కృష్ణ ప్రసాద్ టీడీపీలోకి వెళ్లడం ఇంకా ఊహాగానాలకే పరిమితం అయినా.. ప్రస్తుతం ఏపీలోని రాజకీయాల్లో జరుగుతున్న అనూహ్య పరిణామాల్లో ఏదైనా, ఎప్పుడైనా జరగొచ్చనేది తెలుపుతుంది. మైలవరం రాజకీయ భవితవ్యం, రాబోయే ఎన్నికల్లో కృష్ణప్రసాద్ పాత్ర ఎలా ఉండబోతుందనేది తేలాలంటే.. కాస్త టైమ్ రాజకీయ పడుతుందని పరిశీలకులు అంటున్నారు.

# టిడిపిని వీడుతున్నందుకు బాధగా ఉంది

విజయవాడ,తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేయబోతున్నట్టు సోమవారం ఉదయం ప్రకటించిన విజయవాడ ఎంపీ కేశినేని నాని కూతురు కేశినేని శ్వేత 'ఎక్స్' వేదికగా తొలిసారి స్పందించారు. టీడీపీతో నా ప్రయాణం ముగిసిందని బరువెక్కిన హృదయంతో తెలియజేస్తున్నాను.

నాకు మార్గనిర్దేశనం చేసిన టీడీపీ అధినేత చంద్రబాబు సార్‌కి, లోకేశ్ అన్నకి ధన్యవాదాలు. ప్రేమాభిమానంతో మద్ధతుగా నిలుస్తున్న విజయవాడ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు. కేశినేని నాని కార్యాలయం ద్వారా నా సేవలను కొనసాగిస్తానని ఆమె 'ఎక్స్'లో రాసుకొచ్చారు. ఈ సందర్భంగా నాలుగు ఫొటోలను ఆమె షేర్ చేశారు. రెండు ఫొటోల్లో చంద్రబాబు పక్కన శ్వేత కనిపించారు. మరో ఫొటోలో చంద్రబాబు, కేశినేని నాని, శ్వేత ఒకేచోట మాట్లాడుతూ కనిపించారు. ఇక టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌తో ఉన్న మరో ఫొటోని ఆమె పంచుకున్నారు. ఈ ఫొటో రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. ఇదిలావుండగా కార్పొరేటర్ పదవికి కేశినేని శ్వేత సోమవారం ఉదయం రాజీనామా చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 11వ డివిజన్ కార్పొరేటర్‌గా రాజీనామా చేశానని, రాజీనామా ఆమోదం పొందాక టీడీపీకి కూడా రాజీనామా చేస్తానని ప్రకటించారు. తాము ఎప్పుడూ టీడీపీని వీడాలని భావించలేదని, పార్టీయే తమను వద్దనుకున్నప్పుడు కొనసాగడం సబబుకాదని ఆమె వ్యాఖ్యానించారు. ఇక కేశినేని నాని కూడా టీడీపీకి రాజీనామా చేశాక కార్యకర్తలతో మాట్లాడి భవిషత్ కార్యాచరణ ప్రకటిస్తామని ఆమె తెలిపారు.

# సంచలన ఆరోపణలు..

అమరావతి,టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుకు ఎన్టీఆర్ జిల్లా మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ లీగల్ నోటీసు ఇచ్చారు. దేవినేని ఉమ తనపై అసత్య, తప్పుడు ఆరోపణలు నోటీసులో ఉన్నట్లు తెలిసింది. ఇందులో ఒక్క నిజం కూడా లేదని చెప్పారు. ఉమ తాను చేసిన ఆరోపణలకు సంబంధించి తనకు బహిరంగ క్షమాపణ చెప్పకపోతే రూ.10 కోట్లకు పరువునష్టం దావా వేస్తామని ప్రకటించారు. ఈ మేరకు వసంత కృష్ణప్రసాద్ కోసం ఆయన లాయర్లు దేవినేని ఉమాకు లీగల్ నోటీసు జారీ చేశారు. గత ఏడాది నవంబరు 22న మైలవరం టీడీపీ నిర్వహించిన మీడియా సమావేశంలో దేవినేని ఉమా వసంతప్రసాద్‌పై హత్య, ఆర్థిక నేరాలను మోపుతూ ఆరోపణలు చేశారు. దీనితో తన పరువుకు భంగం వాటిల్లిందని వసంత కృష్ణప్రసాద్ లీగల్ నోటీసులు ఇచ్చారు. దేవినేని ఉమా తనపై చేసిన 14 తప్పుడు ఆరోపణల్లో ఒక్కటి కూడా నిజం లేదని కృష్ణప్రసాద్ తరపు న్యాయవాదుల బృందం లీగల్ నోటీసులో ప్రకటించారు. వీటికి బహిరంగ క్షమాపణ చెప్పకపోతే రూ.10 కోట్లకు పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించింది. కాగా 2019 ఎన్నికల్లో మైలవరం నుంచి టీడీపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన దేవినేని ఉమాపై వైసీపీ పోటీ చేసిన వసంత కృష్ణప్రసాద్ గెలుపొందారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ అధినేత జగన్.. ఆయనకే సీటు కేటాయించారని చెబుతున్నారు. స్థానచలనం కలిగిస్తే ఆయనకు ఎన్టీఆర్ జిల్లాలోనే జగ్గయ్యపేట కోసం కేటాయిస్తారని అంటున్నారు. లేదంటే మైలవరం నుంచే వైసీపీ నుంచి వసంత కృష్ణప్రసాద్ బరిలోకి దిగుతారని చెబుతున్నారు. మరోవైపు టీడీపీ తరపున దేవినేని ఉమా పోటీ చేయడం ఖాయమంటున్నారు. గతంలో నాలుగు పర్యాయాలు నందిగామ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన దేవినేని ఉమ 2014లో మైలవరం నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచారు. నాడు చంద్రబాబు ప్రభుత్వంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో కీలకమైన ఎన్నికల ముంగిట, అధికార ప్రతిపక్ష నేతల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు, లీగల్ నోటీసులతో మైలవరం నియోజకవర్గంలో వేడి రాజుకుంది. వసంత కృష్ణప్రసాద్ లీగల్ నోటీసుల నేపథ్యంలో దేవినేని ఉమ ఎలా కనిపించిందనేది ఆసక్తికరంగా మారింది.

# సందేశం వస్తే...

హైదరాబాద్, సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ముఖ్యంగా వాట్సప్, మెయిల్, సెల్‌ఫోన్లకు వచ్చే మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నిపుణులు, పోలీసులు సూచిస్తున్నారు. సైబర్ నేరాల పట్ల ఒకవైపు ప్రజలను చైతన్యవంతం చేస్తున్నా..మరోవైపు సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకొని చాలా మంది అమాయక ప్రజలు మోస పోతూనే ఉన్నారు.గిఫ్ట్, రుణాలు, లాటరీ, టవర్స్, బంగారం, స్వల్ప వడ్డీలు, వ్యాపారం, విమాన టికెట్స్ తదితర ఆశలు కల్పిస్తూ యదేశ్ఛగా సైబర్ నేరగాళ్లు నెట్టింట వేదికగా దోపిడీకి పాల్పడుతున్నారు. ఇటీ-వల కాలంలో సైబర్ నేరాలు చాలా పెరిగాయని పోలీసుల నివేదికలు వెల్లడిస్తూనే ఉన్నాయి. ఇలాంటి నేరాలకు పాల్పడే వ్యక్తులను పట్టు-కొని, డబ్బులు రికవరీ చేయడం పోలీసులకు సైతం కష్టతరంగా మారింది. ఉద్యోగుల నుంచి మొదలుకొని, సామాన్యులే కాదు.. చివరకు ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు సైతం సైబర్ మోసా లకు గురైన బాధితుల జాబితాలో ఉన్నారు.సాంకేతిక అభి వృద్ధి నేపథ్యంలో ప్రతిదీ డిజిటలైజేషన్‌గా మారడం, ఆన్‌లైన్ షాపింగ్, క్యాష్ ఆన్ డెలివరీ ఆప్షన్, ఆఫర్ కోసం క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా డబ్బులు చెల్లిస్తున్న క్రమంలో ఇది సైబర్ నేరగాళ్లు వరంగా మారింది. ఆన్‌లైన్‌లో ప్రముఖ కంపెనీలకు సంబంధించి నకిలీ వెబ్‌సైట్‌లు రూపొందిస్తూ కేటుగాళ్లు అందినకాడికి దండుకుంటున్నారు. అలాగే ప్రముఖ బ్యాం కులు, ప్రభుత్వ సంస్థల లోగోలతో నకిలీ వెబ్‌సైట్లను సృష్టించి ఆన్‌లైన్‌లో ఉంచడంతో ఆయా లింక్ క్లిక్ చేసిన వారు తమ వ్యక్తిగత వివరాలు నమోదు చేయడంతో వారి బ్యాంక్ ఖాతాలో ఉన్న నగదు ఖాళీ అవుతోంది.

అనుసంధానంతో అనర్థం

%ఇటీవల కాలంలో సెల్‌ఫోన్ నంబర్‌కు ఆధార్‌తో పాటు- బ్యాంకు ఖాతాలు, భూముల వివరాలు, ఉద్యోగ సమాచారం వంటివి అనుసంధానం చేయకతప్పడం లేదు. దీంతో నేరగాళ్లు ఫోన్ నెంబర్‌ను సేకరించి, దానికి ఉన్న యూపీఐ ఐడీని తెలుసుకోవడానికి అనేక రకాల లింక్‌లను సృష్టిస్తున్నారు. గూగుల్ పే, ఫోన్ పే ఇకపై వాడలేరు.. అంటూ మెసేజ్‌లు పంపుతారు. ఏదో అయిపోతుందనే కంగారులో సదరు లింకులను క్లిక్ చేసిన వెంటనే ఖాతా వివరాలు పూర్తిగా సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్తు న్నాయి. నేరగాళ్లు ప్రత్యేకంగా తయారు చేసుకున్న ప్రోగ్రా మింగ్ యాప్ నుంచి బ్యాంకు ఖాతా నిలిచిపోయి వారి బ్యాంకు ఖాతా నుంచి సునా యాసంగా నగదు కాజేస్తున్నారు. గూగుల్‌లో కస్టమర్ కేర్ నెంబర్ కోసం వెతికారంటే సైబర్ నేరగాళ్ల చేతిలో పడినట్లే. ఆధార్ ఎనబుల్ పేమెంట్ సిస్టమ్ ద్వారా కూడా మోసాలకు పాల్పడుతున్నారు. ఏటీ-ఎం సౌకర్యం లేని ప్రాంతాల్లో నగదును తీసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఏఈపీఎస్ పద్ధతిని ప్రవేశపెట్టింది. తద్వారా ఫింగర్ ప్రింట్ సాయంతో రోజుకు రూ.10వేల వరకు డ్రా చేసుకునే అవకాశం ఉంది. ఇది కూడా సైబర్ నేరగాళ్లకు ఒక అవకాశంగా మారింది. దీంతో పలు రకాలుగా ప్రజల వేలిముద్రలను సేకరించి, ఏఈపీఎస్ ద్వారా డబ్బులు దోచేస్తున్నారు.

పోలీసుల అవగాహన

దేశ వ్యాప్తంగా సైబర్ నేరాలు పెరుగుతుండడం రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో కళాజాత ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. గతంలో మూఢనమ్మకాలపై కళాజాతలు నిర్వహించే పోలీసులు ఇటీవల కాలంలో సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. కాగా సైబర్ నేరస్థుల చేతిలో నిరక్షరాస్యుల కన్నా అక్షరాస్యులే ఎక్కువగా మోసం పోతున్నారని, స్వల్ప పెట్టుబడులతో అధిక లాభాలు గడించవచ్చన్న ఆశతో అత్యధికులు సైబర్ చీటర్ల ఉచ్చులో పడుతున్నారని పోలీసు ఉన్నతాధికారులు పేర్కొం టున్నారు. ఎలాంటి మోసం జరిగినా తొందరగా స్పందించి, దగ్గరలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి.బ్యాంక్ మేనేజర్ అంటూ, ప్రభుత్వ అధికారినంటూ వచ్చిన కాల్స్‌ను నమ్మొద్దని అనుమానం వచ్చిన వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన సూచిస్తు న్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే, 24 గంటల్లోపు జాతీయ హెల్ప్‌లైన్ 155260తో పాటు- కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు నిర్వహిస్తున్న వెబ్ పోర్టల్‌కు ఫిర్యాదు చేయాలని వివరి స్తున్నారు. దీంతో సైబర్ -క్రై-ం ఖాతాల్లోకి బదిలీ కాకుండా చర్య లు తీసుకునే అవకాశం ఉంటు-ంది. సైబర్ నేరగాళ్ల ఖాతాలో డబ్బు ఉన్నప్పుడు బ్యాంకు అధికారులను అప్రమత్తం చేసి, వాటిని ఫ్రీజ్ చేస్తారు. ఇది 24 గంటల్లోపు ఫిర్యాదు చేస్తే సాధ్యమవుతుందని పోలీసులు పేర్కొంటున్నారు.

# సాగర్‌లో భారీగా గంజాయి పట్టివేత

నల్లగొండ, ఖాళీ టమాటా ట్రేల మధ్య గంజాయిని మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న 330కిలోల గంజాయిని నాగార్జున సాగర్ లో ఆదివారం అర్ధరాత్రి పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివవరాల ప్రకారం.. గంజాయిని తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు నాగార్జునసాగర్, ఏపీ సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఓ డీసీఎం వ్యాన్‌లో ఖాళీ టమాటా ట్రేల మధ్య గంజాయిని తరలిస్తుండగా 168 ప్యాకెట్ల గంజాయిని పట్టుకున్నారు. నలుగురు నింది తులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జిల్లాలకు కొత్తరూపు! రాష్ట్ర ప్రభుత్వం యోచన

హైదరాబాద్,తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల రూపురేఖలు మార్చేం దుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వేగంగా అడు గులు వేస్తోంది. జనాభా, అసెంబ్లి, లోక్‌సభ నియోజకవర్గాలు, నదులు, ప్రాజెక్టులు వంటి కీలక మైన అంశాలను పరిగణలోకి తీసుకుని జిల్లాల ప్యునర్విభజన ప్రక్రియకు శ్రీకారం చుట్టాలన్న నిర్ణయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చినట్టు తెలుస్తోంది. వచ్చే నెల చివరిన లేదా మార్చిలో నిర్వహించే అసెంబ్లి బడ్జెట్ సమావేశాల్లో జిల్లాల మార్పులు, చేర్పులపై పూర్తిస్థాయిలో చర్చించి తుది నిర్ణయానికి రావాలని అన్నిపార్టీల ఏకాభిప్రాయాన్ని సాధించి ముందు కెళ్లాలన్న అభిప్రాయంతో ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది.తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం అశాస్త్రీయంగా జిల్లాలను ఏర్పాటు చేసిందని, కనీసం విపక్ష పార్టీల నేతలతో చర్చిం చకుండా అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయకుండాఒంటెద్దుపోకడతో పాత జిల్లాలను విభజించి కొత్త వాటిని ఏర్పాటు చేసిందని అధికార పార్టీ కాంగ్రెస్ ఆరోపిస్తోంది. అశాస్త్రీయంగా జిల్లాలను ఏర్పాటు చేయడం మూలంగా అధికార యంత్రాంగం అనేక సమస్య లను ఎదుర్కొంటోందని పాలక పక్షం చెబు తోంది. జిల్లాల విభజనలో జరిగిన పొర పాట్లను, చేసిన తప్పిదాలను సరిదిద్ది పటి ష్టమైన యంత్రాగాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్లాలన్న పట్టుదలతో సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నట్టు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లాలను విడదీసి కొత్త జిల్లాలను ఏర్పాటు చేసే సమయంలో ఒక పద్దతిని అవలంభించలేదన్న విమర్శలు న్నాయి. ఎవరికి పడితే వారికి అడిగిందే తడవుగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాలను, రెవెన్యూ డివిజన్లను, చివరికి మండలాలను ప్రకటించారని చెబుతున్నారు.ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న జిల్లాల పునర్విభజనలో ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్టు సమాచారం. గతంలో నిజామాబాద్ జిల్లా ఉండేదని.. కొత్తగా ఇదే జిల్లాలో కామారెడ్డి జిల్లాను ఏర్పాటు చేశారని, అలాగే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొత్తగూడెం జిల్లా చేరిందని, ఇదే తరహాలో పెద్ద జిల్లాలో మూడు చిన్న జిల్లాలో రెండు ఉ ండేలా పునర్విభన చేసేలా ప్రభుత్వం ప్రాథమిక కసరత్తుకు శ్రీకారం చుట్టినట్టు సమాచారం. అవసరమైన చోటే కొత్త రెవెన్యూ డివిజన్లను, మండలాలను కొన సాగించేలా చర్యలు తీసుకోవాలని భావి స్తున్నట్టు సమాచారం.

పునర్విభజనకు స్వయం ప్రతిపత్తి సంస్థ ఏర్పాటు!

జిల్లాల పునర్విభజనకు ఓ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. విశ్రాంత హైకోర్టు లేదా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి లేదా న్యాయమూర్తి నేతృత్వంలో ఒక స్వయం ప్రతిపత్తి గల ఉన్నత స్థాయి కమిటీని నియమించి జిల్లాల ఏర్పాటుపై అధ్యయనం చేసే నిర్ణయానికి ప్రభుత్వం వచ్చినట్టు చెబుతున్నారు. ఈ కమిటీ ఆయా జిల్లాలు, నియోజక వర్గాలు, మండలాలు, చివరికి గ్రామా లలో పర్యటించి సభలను నిర్వహించి ప్రజాభిప్రాయాలను సేకరిస్తుందని చెబుతున్నారు. ప్రజలతో ముఖాముఖి సమావేశమై వారి అభిప్రాయాలను తీసుకుని పూర్తిగా శాస్త్రీయ పద్ధతిలో, రాజకీయ జోక్యం లేకుండా నిర్ణయాలు ప్రకటించేలా చూడాలని, ప్రభుత్వం నియమించే కమిషన్ పూర్తిగా 119 నియోజకవర్గాలను తిరిగేలా చర్యలు తీసుకోనున్నట్టు సమాచారం.అక్కడ మునిసి పాలిటీలు, మండలాలు ఎన్ని ఉ న్నాయి? అర్బన్ ఏరియాలు, రూరల్ ఏరియాలు ఎలా ఉన్నాయన్న వివరాలన్నింటినీ తెలుసుకుంటారని తెలుస్తోంది. కొత్త మండలాలను ఏర్పాటు చేశారే తప్ప మండలానికి కార్యా లయం అందుబాటులో లేక ఎక్కడో ఒక చోట భవనానికి, గదికి బోర్డు తగిలించి కార్యాకలాపా లను నిర్వహిస్తున్నారని, మండల రెవెన్యూ అధికారి, సిబ్బంది కూర్చు నేందుకు కుర్చీలు కూడా లేకపోవడం బట్టి చూస్తుంటే అంత హడావుడిగా ఎవరికోసం మండల, రెవెన్యూ కార్యాల యాలు ఏర్పాటు చేశారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఒక పాఠశాల, ఆస్పత్రి, జూనియర్ కాలేజీ, పోలీస్ స్టేషన్ వంటివి మండలాల్లో ఏవీ లేవని, వీటి కోసం ప్రజలు సమీపంలోని ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని చెబుతున్నారు. ఇందుకు సీఎం రేవంత్ ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్‌ను ఉదాహరణగా చూపిస్తున్నారు.




ఈ నియోజకవర్గంలో ఎన్నికలకు ముందు హడావుడిగా మూడు మండలాలు ఇచ్చి, గోడలకు బోర్డులు తగిలించారని చెబుతున్నారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నారాయణ్ పేట్ డివిజన్‌లో ఒకప్పుడు 18 మండలాలు ఉండేవని, ఒక డీఎస్పీ కింద 18 మండలాలు పనిచేసేవని గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు వనపర్తి జిల్లాలో ఆరు మండలాలను ఎనిమిది మం డలాలు చేశారని, ఆ ఎనిమిది మండలాలకు ఒక ఎస్పీని నియమించారని, కేవ లం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిని సం తృప్తి చేయాలన్న ఉద్దే శంతో అప్పటి సీఎం కేసీఆర్ వనపర్తిని జిల్లాగా ప్రకటించా రని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యాని స్తున్న సంగతి తెలిసిందే. జిల్లాల పునర్విభజన ప్రక్రి యను రాజకీయంగా చేస్తే ఆరోపణలు వస్తాయని, అలా కాకూడదనే ఈ తరహా ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోందని, అందుకే జ్యుడీషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేసి స్వతంత్రంగా వ్యవహరించి నివేదిక ఇవ్వాలన్నదే ప్రభుత్వ నిర్ణయమని అధికారులంటున్నారు. ఇలా చేయడం వల్ల పెద్దగా వివాదాలు ఉండవని, అందుకే అదే పద్ధతిలో చేయాలని ప్రభుత్వం భావిస్తోందని ఉన్నతాధికా రులు చెబుతున్నారు.

మూడు లేదా నాలుగు జిల్లాలు కానున్న హైదరాబాద్

హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలను మూడు లేదా నాలుగు జిల్లాలుగా విభజించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. 15 అసెంబ్లీ నియోజక వర్గాలు, కోటి మంది జనాభా ఉన్న తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఒకే ఒక జిల్లా ఉండడం మూలంగా పాలనా పరమైన సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం. హైదరాబాద్ పాత బస్తీతో పాటు ఒకటి రెండు నియోజకవర్గాలను కలిపి ఒక జిల్లాగా, సికింద్రాబాద్ ప్రాంతాన్ని మరొక జిల్లాగా, కంటోన్మెంట్ ప్రాంతాన్నంతా ఇంకో జిల్లాగా ప్రకటించాలన్న యోచనలో ప్రభుత్వం ఉన్నట్టు సమాచారం. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో గత ప్రభుత్వం మేడ్చల్, వికారాబాద్ జిల్లాలను ఏర్పాటు చేసింది. ఈ జిల్లాలు పూర్తి అశాస్త్రీయంగా విభజించారని భావిస్తోన్న ప్రభుత్వం ఈ జిల్లాలను పునర్విభజించాలన్న యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. ప్రతి లోక్‌సభ నియోజకవర్గానికి ఒక జిల్లా ఉండాలన్న ప్రతిపాదనతో పాటు జనాభా, జిల్లా విస్తీర్ణం తదితర అంశాలను గమనంలోకి తీసుకుని జిల్లాల పుర్విభజనకు శ్రీకారం చుట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించినట్టు ప్రచారం జరుగుతోంది.

ఉమ్మడి రాష్ట్రంలో పది జిల్లాలు

తెలంగాణ ఏర్పాటు కాక ముందు ఉమ్మడి రాష్ట్రంలో 23 జిల్లాలుండగా తెలంగాణాలో 10, ఆంధ్రప్రదేశ్‌లో 13 జిల్లాలుండేవి. పరిపాలనా సౌలభ్యం కోసం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ సుదీర్ఘ అధ్యయనం చేసి దశలవారీగా కొత్తగా 23 జిల్లాలను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఇష్టారాజ్యంగా కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి అధికారులకు పనులు లేకుండా చేశారని, దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని భావిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల పునర్విభజనకు నడుం బిగించాలని నిర్ణయించారు. గతంలో అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనకు అనుసరించిన విధానాన్నే ఇందుకు అమలు చేయాలన్న నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం.

# అడవుల్లో ఆధిపత్య పోరు..స్మగ్లర్లతో పొంచి ఉన్న ముప్పు



ఆదిలాబాద్,పెద్దపులుల కదలికలు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో అలజడి సృష్టిస్తున్నాయి. కాగజ్‌నగర్ మండలం దారిగాం శివారులో ఒక ఆడపులి తీవ్ర గాయాలతో మృత్యువాత పడిన సంఘటన అటవీశాఖ అధికారుల్లో కలకలం రేపుతుండగా, తూర్పు, పశ్చిమ జిల్లాలోని దట్టమైన అటవీ ప్రాంతాల్లో, ప్రాణహిత నదీ పరివాహక ప్రాంతంలో పెద్దపులుల సంచారం పెరిగిపోతున్నా అటవీశాఖ యంత్రాంగం నిర్లిప్తంగానే వ్యవహరిస్తోంది. పొరుగు మహారాష్ట్రలోని తాడోబా వన్యప్రాణి విభాగం నుండి ప్రాణహిత నది దాటి కాగజ్‌నగర్, జైపూర్, చెన్నూరు వరకు కారిడార్‌గా ఏర్పడి పెద్దపులులు వలస వస్తున్నా వాటి ఆవాసం, సంరక్షణ గురించి ప్రత్యేక కార్యాచరణ రూపొందించకపోవడం విమర్శలకు తావిస్తోంది.ఆదిలాబాద్ జిల్లా పెన్‌గంగ నదీ పరివాహక ప్రాంతం పరిధిలోని తాంసి కె, భీంపూర్ మండలాల్లో రెండునెలల పాటు పులుల సంచారం పెరుగడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు హడలెత్తిపోయారు. మైదాన ప్రాంతాల్లోకి పులులు రావడంతో ఇక్కడి ప్రజలు హైరానా పడగా ఆతర్వాత తిరిగి మహారాష్ట్రలోని తాడోబా ప్రాంతానికి వెనక్కి వెళ్లడంతో ఊపిరి పీల్చుకున్నారు. తాజాగా ప్రాణహిత సరిహద్దులోని కాగజ్‌నగర్ రూరల్ మండలం దారిగాం శివారులో ఆడపులి మృత్యువాత పడ్డ సంఘటన అటవీశాఖాధికారుల్లో అలజడి రేపింది. మరో ఆడ పులితో ఘర్షణ పడి రెండు పులులు దాడి చేసుకున్న ఘటనలోనే రెండుసంవత్సరాల లోపు వయస్సు ఉన్న ఆడపులి మృత్యువాత పడిందని, మరో పశువు కూడా చనిపోయిందని అటవీశాఖ డీఎఫ్ఓ నీరజ్ కుమార్ ఆదివారం మీడియా సమావేశంలో వెల్లడించారు. అయితే ఇటీవల జరిగిన పులుల సంచారం, పశువులపై దాడుల సంఘటనలు చర్చనీయాంశంగా మారాయి.కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో ఒకటి రెండు పులుల మినహా కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలోనే 8 నుంచి 10 పులులు ఉన్నట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలోని దట్టమైన అటవీ ప్రాంతం ప్రాణహిత పెద్దవాగు పరివాహక ప్రాంతాలు పులుల ఆవాసానికి అనుకూలంగా ఉంటాయి. గడ్డితోపాటు వన్యప్రాణులు కూడా అధికంగా ఉండటంతో ఆహారం కోసం పులులు ఈ ప్రాంతంలో అధికంగా సంచరించి ఇక్కడే ఆవాసం ఏర్పర్చుకుంటు న్నట్లు పరిస్థితులను బట్టి తెలుస్తోంది. గత డిసెంబర్‌లో కాగజ్‌నగర్, వాంకిడి ప్రధాన రహదారి సమీపంలో పశువుల మందపై పులి దాడి చేసి ఒక పశు వును హతమార్చగా అక్కడే ఉన్న పసువుల కాపరి గులాబ్ దాస్‌పై దాడి చేసిన ఘటనలో అతను తీవ్రగాయాలతో బయటపడ్డాడు. గత ఏడాది కాగజ్‌నగర్ పట్టణంలో ఎలక్ట్రిషియన్‌గా పనిచేసే ఓ వ్యక్తి ఆసిఫాబాద్ నుండి కాగజ్‌నగర్ వస్తుండగా అంకుసాపూర్ రహదారిలో ఒక్కసారిగా పులి రోడ్డు దాటుతూ కనిపించింది. కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలోని సిర్పూర్ టి, కాగజ్‌నగర్ ఫారెస్టు రేంజ్ ఏరియాల్లో ఒక పులి నాలుగు పిల్లలతో సంచారం చేస్తున్నట్లు అటవీ అధికారులు సైతం నిర్ధారించారు.పులి పిల్లలు నాలుగు నెలల తర్వాత పెద్దగా ఎదిగి ఒంటరిగా సంచరించడానికి అవకాశం ఉంటుందని, అప్పటివరకు తమ వెంట పులులు పిల్లలను సంరక్షించుకుంటాయని పేర్కొంటున్నారు. అయితే ఇటీవల ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలం బీంపూర్, గొల్లగాట్, తాంసి కె ప్రాంతాల్లో తిప్పేశ్వర్ అభయారణ్యం నుండి పెన్‌గంగ నదీ పరివాహక ప్రాంతంలో తాగునీటి కోసం వచ్చి నదీ తీరం దాటి ఆదిలాబాద్ జిల్లాలో పులులు ప్రవేశించిన సంఘటనలు హడలెత్తించాయి. పంట చేలకు వెళ్లకుండా రైతులు ముఖ్యంగా మహిళలు ఇంట్లోనే ఉండిపోగా మరికొందరు పగటి పూట పంట చేలలో పనిచేసి పులి భయంతో సాయంత్రం లోపు ఇంటికి తిరిగి వచ్చేవారు.

పెద్ద పులులపై స్మగ్లర్ల కన్ను

పంట చేల రక్షణ కోసం అడవి పందుల బెడద నుండి తప్పించుకునేందుకు రక్షణగా పంట చేల చుట్టూ బిగిస్తున్న ఉచ్చుల్లో పడి వన్యప్రాణులు ప్రాణాలు కోల్పోతున్నాయి. ఉచ్చులు జంతువుల పాలిట యమపాశాలుగా మారుతున్నాయి. మరోవైపు వేటగాళ్ల ఉచ్చులతో పెద్దపులులతో పాటు అటవీ జంతువుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది. గతంలో మంచిర్యాల పరిధిలోని శివారం అటవీ ప్రాంతంలో పందుల బెడద నుండి తప్పించుకునేందుకు కరెంటు తీగలు అమర్చగా వీటి ఉచ్చులో పడి ఒక పులి ప్రాణాలు కోల్పోయింది. లక్షెట్టిపేట పరిధిలోనూ అటవీ జంతువుల కోసం పెట్టిన ఉచ్చులో ఒక చిరుతపులి కూడా మరణించింది. చెన్నూరు ప్రాంతంలోని తంగిడి సోమారం, ఖానాపూర్ రేంజ్ పరిధిలోని పెంబి అటవీ ప్రాంతాల్లో పంట చేల రక్షణ కోసం పెట్టిన ఉచ్చులతో పులులతో పాటు వన్యప్రాణులు ప్రాణాలు కోల్పోతుండగా పలు చోట్ల రైల్వేట్రాక్‌లపై నుండి దాటుతూ రైలు ప్రమాదాల్లో పులులు మృతి చెందిన సంఘటనలు ఇప్పటికీ జిల్లాలో కోకొల్లలు. పెద్దపులుల సంరక్షణ కోసం ప్రతీ ఏటా ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు ఖర్చు చేస్తుండగా వాటి సంరక్షణ, ఆవాస ప్రాంతాల్లో పులుల గురించి ప్రత్యేక చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సహజంగా అడవుల్లో మగపులుల మధ్యనే ఘర్షణలు జరుగుతుంటాయి తప్ప ఆడపులుల మధ్య ఎలాంటి ఆధిపత్య పోరు ఉండదని అటవీ అధికారులే చెపుతుంటారు.

# గుజరాత్ ప్రభుత్వ నిర్ణయం చెల్లదని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, గుజరాత్ కు చెందిన బిల్కిస్ బానో కేసులో సుప్రీంకోర్టు సోమవారం సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసుల్లో దోషులైన 11 మందిని జైలు నుంచి ముందుగానే విడుదల చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ పై విచారించిన సర్వోన్నత న్యాయస్థానం.. గుజరాత్ ప్రభుత్వ నిర్ణయాన్ని సస్పెండ్ చేసింది. ప్రభుత్వానికి క్షమాభిక్ష ఇచ్చే అధికారం లేదని స్పష్టం చేసింది. ఆ 11 మందిని 2 వారాల్లోగా జైలు అధికారుల ఎదుట లొంగిపోవాలని ఆదేశించింది. జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ లతో కూడిన ధర్మాసనం సుదీర్ఘ విచారణ అనంతరం ఈ తీర్పు ఇచ్చింది. ఈ కేసు విచారణ మహారాష్ట్రలో జరిగినందున.. దోషులకు రెమిషన్ మంజూరు చేసే అధికారం గుజరాత్ ప్రభుత్వానికి లేదని తెలిపింది. అలాగే, ఈ కేసులో రెమిషన్ కోరుతూ దోషి చేసిన విజ్ఞప్తిని పరిశీలించాలంటూ 2022 మార్చిలో సుప్రీంకోర్టు మరో బెంచ్ ఇచ్చిన ఆదేశాలపైనా తాజా ధర్మాసనం స్పందించింది. వాస్తవాలను దాచి, మోసపూరిత మార్గాల ద్వారా దోషి ఆ ఆదేశాలు పొందలేదని పేర్కొంది. గుజరాత్ అల్లర్ల సందర్భంగా 2002 సమయంలో బిల్కిస్ బానోపై అత్యాచారం చేసి, ఆమె కుటుంబసభ్యులను హతమార్చిన ఘటనలో.. 11 మంది దోషుల ముందస్తు విడుదలను సవాలు చేస్తూ గుజరాత్ ప్రభుత్వ తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దోషులను గుజరాత్ ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో ప్రభుత్వంపై ప్రతిపక్షాలు, సామాజిక సంఘాలు, ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నేరస్తులను హీరోలుగా చూడడం, వారిని సాదరంగా స్వాగతించడం వంటివి జనాల్లో తీవ్ర అంసతృప్తికి కారణమయ్యాయి. దోషుల విడుదల గురించి తనకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని బిల్కిస్ బానో వాపోయారు. ఎలాగైనా న్యాయం చేయాలని సుప్రీంకోర్టు తలుపు తట్టారు. సుప్రీంకోర్టులో బిల్కిస్ బానో దాఖలు చేసిన పిటిషన్‌తో సహా 11 రోజుల విచారణ తర్వాత జస్టిస్ బీవీ. నాగరత్న, ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం అక్టోబర్‌లో తన తీర్పును రిజర్వ్ చేసింది. రిమిషన్‌కు సంబంధించిన ఒరిజినల్ రికార్డులను సమర్పించాలని కేంద్రాన్ని, గుజరాత్ ప్రభుత్వాన్ని కోరింది. 1992 నాటి చట్టం ఆధారంగా గుజరాత్ ప్రభుత్వం దోషులను విడుదల చేసింది. ఇప్పటికే 14 ఏళ్ల జైలు శిక్ష అనుభవించి, సత్ప్రవర్తన ప్రదర్శించారని అందుకే వారిని రిలీజ్ చేస్తున్నట్లు ప్రత్యేక ప్యానెల్ తమ నిర్ణయాన్ని సమర్థించుకుంది. ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ.. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన మహువా మొయిత్రా, సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యురాలు సుభాషిణి అలీ, జర్నలిస్ట్ రేవతి లాల్, లక్నో యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ రూప్ రేఖా వర్మలు సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యాలపై విచారణ జరిపిన ధర్మాసనం.. ' దోషుల మరణశిక్షను యావజ్జీవ కారాగార శిక్షగా మార్చారు. అటువంటి పరిస్థితిలో 14 సంవత్సరాలు శిక్ష అనుభవించిన తర్వాత వారిని ఎలా విడుదల చేశారు.? ఇతర ఖైదీలను ఎందుకు విడుదల చేయలేదు.?' అని ప్రశ్నించింది. సబర్మతి ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం తర్వాత చెలరేగిన మతపరమైన అల్లర్ల సమయంలో బిల్కిస్ బానో.. సామూహిక అత్యాచారానికి గురయ్యారు. అప్పుడు ఆమె వయస్సు 21 సంవత్సరాలు. అంతే కాకుండా ఆమె గర్భిణీ కూడా. అల్లర్లలో హత్యకు గురైన ఏడుగురు కుటుంబ సభ్యులలో ఆమె మూడేళ్ల కుమార్తె కూడా ఉండటం ఆమెను తీవ్ర విషాదంలోకి నెట్టేసింది.

# ప్రజారోగ్యం పట్టని సర్కార్..

హైదరాబాద్:సబ్ కా సాత్ సబ్ కా వికాస్ వినడానికి చెవులకు ఇంపుగా వినిపించే నినాదం. కానీ అమల్లో మాత్రం అందరితో అందరి వికాసం వట్టి మాటగా తేలిపోతున్నది. పిల్లలకు భవిష్యత్తులో రోగాలు రాకుండా కాపాడే వ్యాక్సిన్లను కూడా పూర్తిగా జాతీయ ఇమ్యూనైజేషన్ కార్యక్రమంలో చేర్చకుండా నిర్లక్ష్యం చేస్తున్నది. భారతదేశాన్ని అగ్రగామి దేశంగా మారుస్తున్నామని పదే పదే ప్రగల్భాలు పలికే నేతలు కనీసం దేశంలోని చిన్నారులంతా వ్యాక్సిన్లను వేసుకునే దిశగా కూడా అడుగులు వేయడం లేదు. దేశంలో పేద పిల్లలు, ప్రజలు తరచూ నివారించదగ్గ జబ్బుల బారిన పడి యాతనకు గురవుతున్నారు. అలాంటి జబ్బులను కూడా సకాలంలో గుర్తించి చికిత్స అందించకుండా ఆలస్యం చేస్తే అకాల మరణాలు తప్పవు. ఉదాహరణకు నివారించదగ్గ జబ్బు అయిన గర్భాశయ క్యాన్సర్ వంటి వాటిన పడి దేశంలో ప్రతి 8 నిమిషాలకు ఒక మహిళ ప్రాణాలు విడుస్తున్నది. అభివృద్ధి చెందిన దేశాలు, సోషలిస్టు దేశాలు తమ జాతీయ ఇమ్యూనైజేషన్ కార్యక్రమంలో అన్ని వ్యాక్సిన్లను చేర్చడం ద్వారా మరణాలను తగ్గించిన అనుభవాలు కళ్లెదుట కనిపిస్తున్నా కేంద్రంలోని బీజేపీ సర్కార్‌కు అది ప్రాధాన్యతాంశంగా కనిపించడం లేదు. దేశంలోని పీడియాట్రిషియన్లు (చిన్న పిల్లల వైద్యనిపుణులు), ప్రజారోగ్య ఉద్యమకారులు పదే పదే మొత్తకుంటున్నా కేంద్రం చెవికెక్కడం లేదు. కేంద్ర సర్కార్ ఏ మాత్రం సహకరించకపోవడంతో తరచూ వస్తున్న జబ్బులను గుర్తిస్తూ ఆయా రాష్ట్రాలు కొంత మేర అదనపు వ్యాక్సిన్లను అందిస్తున్నాయి. హిమాచల్ ప్రదేశ్, తెలంగాణలో న్యూమకోకల్ వ్యాక్సిన్‌ను అందిస్తున్నాయి. గవద బిళ్లల (మమ్స్)కు వ్యాక్సిన్ ఇవ్వాలనే డిమాండ్ చాలా కాలం నుంచి ఉన్నప్పటికీ కేంద్రం ఆమోదించకపోవడంతో పేద పిల్లలు దానికీ నోచుకోలేదు. క్యాన్సర్‌తో మరణిస్తున్న వారిలో గర్భాశయ క్యాన్సర్‌తో మరణిస్తున్న వారు రెండో స్థానంలో ఉన్నారు. ఇది రాకుండా తొమ్మిదేండ్ల నుంచి 14 ఏండ్లలోపు బాలికలకు రెండు డోసులు హెపీవీ టీకా ఇవ్వాలని క్యాన్సర్ నిపుణులు, పీడియాట్రిషియన్లు కోరుతున్నా పట్టించుకోవడం లేదు. దీంతో దేశంలో ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒకరు గర్భాశయ క్యాన్సర్‌తో మరణిస్తున్నారు. మెనింగోకోకల్ వ్యాక్సిన్ వేసుకోకుంటే తీవ్రమైన జ్వరం, ఫిట్స్ వచ్చి కోమాలోకి వెళ్లి ప్రాణాంతక స్థితి ఏర్పడుతుంది. మెదడుకు సంబంధించిన ఈ వ్యాధిని కూడా వ్యాక్సిన్ తో నివారించే అవకాశముంది. వీటికి తోడు తరచూ సీజనల్ వ్యాధులుగా చెప్పే టైఫాయిడ్, ఫ్లూ, చికెన్ ఫాక్స్ (ఆటలమ్మ), హెపటైటిస్ ఏ (కామెర్లు) తదితర వ్యాధులను కూడా వ్యాక్సిన్‌తో నివారించే అవకాశముంది. అవగాహన కలిగిన ధనవంతుల పిల్లలు ప్రయివేటులో అన్ని వ్యాక్సిన్లను వేసుకుంటున్నా%ొా%. దేశంలో మెజార్టీగా ఉన్న పేదలకు మాత్రం అవి అందని ద్రాక్షగానే మిగిలిపోయాయి. ఇప్పటికే ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిషియన్ (ఐఏపీ)తో పాటు అంకాలజిస్టులు కేంద్రానికి పలుమార్లు వ్యాక్సినేషన్ ప్రాముఖ్యతను చెప్పినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. వ్యాధుల తీవ్రత, మరణాలకు సంబంధించిన పూర్తి స్థాయి డేటా కూడా లేకపోవడం కేంద్రం నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్నది. బడ్జెట్ లేదంటూ సాకులు చెపుతూ పేదల ఆరోగ్యంతో కేంద్రం చెలగాటమాడుతున్నది. అమెరికా, ఆస్ట్రేలియా, వియత్నాం లాంటి దేశాల్లో నేషనల్ ఇమ్యూనైజేషన్‌లో ఎక్కువ వ్యాక్సిన్లను వేయడం ద్వారా ఆయా రోగాలు, మరణాలు తగ్గినట్టు గణాంకాలు చెబుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం దేశాలు జాతీయ ఇమ్యూనైజేషన్ కార్యక్రమాన్ని విస్తతం చేయాలని సూచిస్తున్నది. ఇప్పటికైనా పేదలకు అన్ని రకాల వ్యాక్సిన్లను ఇమ్యూనైజేషన్‌లో భాగంగా వేయాలని ఐఏపీ నాయకులు కోరుతున్నారు.

పేదలే ఎక్కువ :డాక్టర్ కె.పవన్ కుమార్

గవద బిళ్లలు తదితర వ్యాధులతో వచ్చే వారిలో పేద పిల్లలే ఎక్కువగా ఉ ంటున్నారని ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిషిన్ జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ కె.పవన్ కుమార్ తెలిపారు.

# విడివిడిగా ఎమ్మెల్సీ ఎన్నికలు..రెండు సీట్లూ కాంగ్రెస్‌కు దక్కే ఛాన్స్




హైదరాబాద్,ఎమ్మెల్సీ సీట్లతో పాటు, నామినేటెట్ పోస్టుల కోసం అధికార కాంగ్రెస్‌లో ఆశావహుల సంఖ్య పెరుగుతోంది. త్వరలోనే పోస్టులు భర్తీ చేస్తామంటూ సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనతో పలువురు నేతలు గాంధీభవన్‌కు క్యూ కడుతున్నారు. తమ పేర్లను రికమండ్ చేయాలంటే ఒత్తిడి చేస్తున్నారు. ఇకపోతే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీట్లూ అధికార కాంగ్రెస్‌కే దక్కనున్న నేపథ్యంలో వాటిని ఎవరికి కేటాయిస్తారన్నది ఆ పార్టీలో చర్చనీయాంశంగా మారింది. మరో రెండు గవర్నర్ కోటాలో భర్తీచేసే అవకాశం ఉంది. ఈ రెండు సీట్లను ప్రొఫెసర్ కోదండరామ్, కవి అందశ్రీతో భర్తీ చేస్తారని తెలుస్తోంది. ఇకపోతే సామాజిక, ఇతర సమీకరణాల ఆధారంగా నాయకులు తమ ప్రయత్నాలు చేసుకుంటున్నారు. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన కడియం శ్రీహరి, పాడి కౌశిక్‌రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రెండు స్థానాలకు ఒకే ఎన్నిక జరిపితే శాసనసభలో సభ్యుల బలం ఆధారంగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు చెరో ఎమ్మెల్సీ స్థానం దక్కేది. కానీ రెండు సీట్లకు వేర్వేరుగా నోటిఫికేషన్లు ఇవ్వాలని ఇసి నిర్ణయించడంతో ఇప్పుడు రెండూ కాంగ్రెస్ ఖాతాలో పడనున్నాయి.ఈ నెల 29న ఉప ఎన్నిక నిర్వహించాలని నోటిఫికేషన్ జారీ చేసింది. ఇద్దరు ఎమ్మెల్సీల పదవీకాలం ఒకేసారి (2027 నవంబరు 30న) ముగియనున్నా.. వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించాలని ఈసీ పేర్కొంది. ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా విడివిడిగానే ఎన్నికలు నిర్వహించాలని వికాస్‌రాజ్ స్పష్టం చేశారు. దీంతో రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఈ నెల 11న వేర్వేరు నోటిఫికేషన్ల విడుదలకు అసెంబ్లీ కార్యాలయం ఏర్పాట్లు చేస్తోంది. ఎన్నికలు వేర్వేరుగా జరుగుతుండడంతో రెండు సీట్లూ 64 మంది ఎమ్మెల్యేలున్న కాంగ్రెస్‌కు దక్కనున్నాయి. 11న నోటిఫికేషన్లు విడుదల కానుండగా పోటీకి దూరంగా ఉండాలని బిఆర్ఎస్ నిర్ణయించినట్లు సమాచారం. ఈ క్రమంలో ఉన్న రెండు ఎమ్మెల్సీ సీట్ల కోసం కాంగ్రెస్‌లో ఆశావహులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. ముస్లింల నుంచి ఎమ్మెల్యేగా ఎవరూ గెలవకపోవడంతో.. ఒక్క ఎమ్మెల్సీ సీటును ఆ వర్గానికి ఇస్తారని అంతా భావించారు.ఇప్పుడు అదనంగా దక్కనున్న స్థానానికి పోటీ పెరిగింది. ముస్లిం కోటాలో మాజీ మంత్రి షబ్బీర్ అలీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అజహరుద్దీన్, నాంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి ఫిరోజ్ ఖాన్ ప్రయత్నాలు సాగిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ముగ్గురూ ఓడిపోవడం, లోక్‌సభ ఎన్నికల అభ్యర్థిత్వానికి పేర్లు పరిశీలనలో ఉండడం, ఇతర కారణాల రీత్యా అధిష్ఠానం వారి పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే, వక్ఫ్‌బోర్డు మాజీ చైర్మన్ ఖుస్రూపాషా, వరంగల్ జిల్లా నేత జాఫర్ జావేద్ తదితరుల పేర్లూ పరిశీలనలో ఉన్నాయి. గవర్నర్ కోటాలో ఖాళీగా ఉన్న రెండు సీట్లలో సామాజిక రంగంలో టీజేఎస్ అధినేత కోదండరాం పేరు ఖరారైంది. రెండో సీటుకు ప్రజా కవి అందెశ్రీ పేరు వినిపిస్తోంది. ఈయననే ఖరారు చేస్తే.. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ రెండు సీట్లలో ఒకటి కచ్చితంగా ముస్లింలకు కేటాయించాల్సి వస్తుంది. అలగే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, మహేష్‌కుమార్‌గౌడ్, ఉపాధ్యక్షుడు హర్కార వేణుగోపాల్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, సినీ నిర్మాత బండ్ల గణెళశ్ తదితరుల పేర్లను పరిశీలిస్తున్నట్లు చెబుతున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు కాకముందు నుంచీ రేవంత్‌కు మద్దతుదారుగా ఉన్న హర్కార వేణుగోపాల్ పేరూ గట్టిగానే వినిపిస్తోంది. అద్దంకి దయాకర్‌ను వరంగల్ నుంచి లోక్‌సభ బరిలో దించాలని అధిష్ఠానం ఆలోచిస్తోంది. మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్‌రెడ్డి కూడా ఎమ్మెల్సీ సీటును ఆశిస్తున్నా.. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా తీసుకుని ఆయన సేవలను ప్రభుత్వంలో వినియోగించుకోవాలని సీఎం భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

# కాంగ్రెస్‌లో అనూహ్య మార్పులు..మళ్లీ చురుకుగా సీనియర్ నేతలు

రాజమండ్రి,ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు అనూహ్యంగా మారుతున్నాయి. షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరాక ఎపిలో కాంగ్రెస్ నేతలు చురుకుగా వ్యవహరిస్తున్నారు. సీనియర్ నేతలు మంతనాలు జరుపుతూ చురుకుగా మారారు. ఆమె ఏపీ కాంగ్రెస్ బాధ్యతలు తీసుకుంటున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ఈ సమయంలో మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ అనూహ్యంగా తెరపైకి వచ్చారు. తను ప్రతక్ష్యరాజకీయాల్లోకి రానంటూనే రాజమండ్రిలో ప్రత్యక్ష మయ్యారు. ఆయన మాజీ ఎంపీ హర్ష కుమార్‌తో పాటు ఉండవల్లి అరుణ్ కుమార్‌తో సమావేశం అయ్యారు. ఈ సమావేశం రాజకీయంగా కలకలం రేపుతోంది. లగడపాటి రాజగోపాల్ రాష్ట్ర విభజన జరిగితే రాజకీయ సన్యాసం చేస్తానని ప్రకటించారు. ఆ మాట మేరకు ఎన్నికల్లో పోటీ చేయడం లేదు. ఎక్కువగా ఢిల్లీలోనే ఉంటున్నారు. వ్యాపార వ్యవహారాలు చూసుకుంటున్నారు. అయితే ఏపీకి వచ్చినప్పుడు మాత్రం రాజకీయ స్నేహితుల్ని కలుస్తూ ఉంటారు. ఆ సమయంలో ఆయన రాజకీయంపై చర్చ జరుగుతూ ఉంటుంది. షర్మిలను ఏపీ కాంగ్రెస్ చీఫ్ గా చేసే ప్రయత్నాల్లో ఉన్నారని తెలిసిన తర్వాత లగడపాటి రాజగోపాల్ రాజమండ్రికి రావడం ఇద్దరు సీనియర్ మాజీ ఎంపీలతో సమావేశం కావడం సహజంగానే ఆసక్తి రేపుతోంది. హర్షకుమార్ కాంగ్రెస్ లోనే ఉన్నారు. కానీ ఆయన యాక్టివ్ గా లేరు. షర్మిలను చీఫ్‌గా చేస్తారన్న ప్రచారం తర్వాత ఆయన వ్యతిరేకంగా స్పందించారు. రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి ఊడిగం చేయడానికే ఏపీ కాంగ్రెస్ ఉందా అని ప్రశ్నించారు. అలాగే ఉండవల్లి అరుణ్ కుమార్ కూడా ఏ పార్టీలో లేరు. కిరణ్ కుమార్ రెడ్డి జై సమైక్యాంధ్ర పార్టీలో పని చేసిన ఆయన తర్వాత సైలెంట్ అయ్యారు. అప్పుడప్పుడూ ప్రెస్ మీట్లు పెట్టి వైసీపీ అధినేత జగన్ కు సానుకూలంగా మాట్లాడుతారన్న అభిప్రాయం ఉంది. అయితే ఆయన అధికారికంగా వైసీపీలో చేరలేదు. ఆయనకు రాజ్యసభ, ఎమ్మెల్సీ లాంటి పదవులు కూడా వైసీపీ ఆఫర్ చేయలేదు. ఇప్పుడు హర్ష కుమార్ తో పాటు ఉండవల్లి అరుణ్ కుమార్ ను మళ్లీ కాంగ్రెస్ లో యాక్టివ్ అయ్యేలా చూసేందుకు వచ్చే ఎన్నికల్లో పార్లమెంట్ నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు ఒప్పించేందుకు లగడపాటి ప్రయత్నిస్తున్నారని అంటున్నారు. షర్మిలకు మద్దతుగా సైలెంట్ గా ఉండిపోయిన కాంగ్రెస్ నేతల్ని లగడపాటి తెరపైకి తెస్తున్నారన్న వాదన వినిపిస్తోంది. అయితే లగడపాటి రాజగోపాల్ మాత్రం.. అలాంటిదేమీ లేదంటున్నారు. తాను ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చేది లేదని చెబుతున్నారు. రాష్ట్ర విభజనతోనే తన రాజకీయ



జీవితం ముగిసిపోయిందని.. మరోసారి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశమే లేదని ఆయన చెబుతున్నారు. ఓ కార్యక్రమం కోసం రాజమండ్రి వచ్చానని.. ఎప్పుడు రాజమండ్రి వచ్చినా హర్ష కుమార్ ను.. ఉండవల్లి అరుణ్ కుమార్‌ను కలవడం సహజమేనని చెబుతున్నారు. షర్మిల కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ పగ్గాలు చేపట్టిన తర్వాత.. ఎప్పటిలా స్తబ్దుగా ఉండకుండా పూర్తి స్థాయిలో యాక్టివ్ అయ్యేలా చూసేందుకు తెరవెనుక మంత్రాగం జరుగుతున్నట్లుగా రాజకీయవర్గాలు భావిస్తున్నాయి. అయితే తాను క్రియాశీల రాజకీయాల్లోకి వచ్చే ప్రసక్తే లేదని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ స్పష్టం చేశారు. మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్‌ను లగడపాటి రాజగోపాల్ సోమవారం నాడు కలిశారు. ఈ సందర్భంగా లగడపాటి మాట్లాడుతూ...కాకినాడలో శుభకార్యానికి వెళ్లాల్సి ఉందని.. అక్కడికి వెళ్తూ..మర్యాదపూర్వకంగా హర్షకుమార్‌ను కలిశానని తెలిపారు. ప్రజల కోసం వారి అవసరాల కోసం భవిష్యత్తును లెక్కచేయకుండా కాంగ్రెస్ పార్టీని విడిచి పెట్టామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయాలకు తాము పూర్తిగా విభేదించామని తెలిపారు. తాను రాజకీయాల నుంచి తప్పుకునా ఉండవల్లి అరుణ్‌కుమార్, హర్షకుమార్‌లకి మద్దతు ఇస్తానని తెలిపారు. ఎవరు ఎక్కడి నుంచి పోటీ చేసిన వారి తరఫున ప్రచారం చేస్తానని అన్నారు. గతంలో జాతీయ పార్టీకి ప్రాంతీయ పార్టీకి పోటీ ఉండేదని తెలిపారు. ఇప్పుడు ప్రాంతీయ పార్టీల మధ్య పోటీ విపరీతంగా ఉందన్నారు. తనకు రాజకీయంగా పుట్టుకనిచ్చింది కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తనకు చాలా సంతోషకరమన్నారు. తనకు రాజకీయాల్లోకి రావాలని ఆలోచనే లేదని లగడపాటి రాజగోపాల్ పేర్కొన్నారు.

# మరోమారు అక్కసు వెళ్లగక్కిన కెటిఆర్



హైదరాబాద్, మాజీమంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ మరోమారు నోరు పారేసుకున్నారు. అధికారం పోవడంతో అక్కసు వెళ్లగక్కుతూనే ఉన్నారు. కాంగ్రెస్ ఇచ్చినవి 6 గ్యారంటీలు కాదు... 420 హామీలని ఫైరయ్యారు. గతంలోనే ఓ బుక్‌లెట్ విడుదల చేసి తన అక్కసు చాటుకున్న కెటిఆర్ తాజాగా మరోమారు నిజామాబాద్ పార్లమెంటె సెగ్మెంట్ సమీక్షలో సైతం ఇదే విషయం ప్రకటించారు. కాంగ్రెస్ హామీలపై తన అక్కసు వెళ్లగక్కారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలవడానికి అడ్డగోలుగా హామీలను ఇచ్చిందన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ చాలా హామీలపై మాట దాటేస్తుందని కేటీఆర్ విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా నిరుద్యోగ భృతి ఇవ్వలేమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తప్పించుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. అప్పులు, శ్వేత పత్రాల పేరుతో తప్పించుకునే డ్రామాలు చేస్తుందని విమర్శలు చేశారు. దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మీతో పాటు సంక్షేమ కార్యక్రమాన్ని రద్దు చేస్తే లబ్దిదారులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని కెటిఆర్ హెచ్చరించారు. నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లపై బీఆర్ఎస్ ముఖ్య నేతల సమీక్షలో ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్ లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన మీటింగ్ జరిగింది. పార్టీ సీనియర్ నేతలు, నిజామాబాద్ లోక్‌సభ స్థానం పరిధిలోని ముఖ్య నేతలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా పార్టీ అధ్యక్షులు అటెండయ్యారు. అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ ని పరిశీలిస్తే... పార్టీ ఓట్లవారీగా నిజామాబాద్ పార్లమెంట్ మొదటి స్థానంలో ఉందన్నారు. కాంగ్రెస్, బీజేపీ కన్నా బీఆర్ఎస్ ఫస్ట్ ప్లేస్ లో ఉందన్నారు. ఎంపీ ఎన్నికల్లో త్రిముఖ పోరు ఉండే అవకాశం ఉందన్నారు. అసెంబ్లీ ఫలితాలతో సంబంధం లేకుండా తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం... గట్టిగా కొట్లాడాలన్నారు కేటీఆర్. ఎంపీ ఎన్నికల్లో విజయం సాధించాలన్నారు. బీఆర్ఎస్ కు ఎన్నికల్లో గెలుపు, ఓటములు కొత్త కాదన్నారు.

## వైకాపా మళ్లీ వస్తే దుర్మార్గాలు తప్పవు: కోటంరెడ్డి

నెల్లూరు,వైకాపా పాలన మళ్లీ వస్తే వ్యాపారులు బతికే పరిస్థితి ఉందాఅని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రశ్నించారు. నెల్లూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యాపారాలు చేసుకుంటున్న వారిని తరిమేస్తారని అన్నారు. వారిని బెదిరించి గనులు స్వాధీనం చేసుకుంటు న్నారు.

# ఏపీ,తెలంగాణల్లో వ్యూహాలకు తెరలేపిన పార్టీలు

హైదరాబాద్,అనధికారికంగా లోక్ సభ ఎన్నికల సైరన్ మోగింది. ఏపీ, తెలంగాణల్లో అన్ని రాజకీయ పార్టీలు రెడీ అవుతున్నాయి. ఇక ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే సై అంటున్నాయి. అప్పడే జాతీయ పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పార్లమెంటు నియోజకవర్గాల సమన్వయ కర్తల బాధ్యతలను తమ నాయకులకు అప్పగించాయి. ఇక తెలంగాణలో బీఆర్ఎస్, ఏపీలో వైసీపీ, టీడీపీ ఎంపీ అభ్యర్థుల ఎంపికలో కసరత్తులు పారంభించాయి. తెలంగాణలో ఎట్టి పరిస్థితిలో బలాన్ని పెంచుకోవాలని కాంగ్రెస్, బీజేపీ తలమునకల్లో తేలుతున్నాయి. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ పార్టీ నియోకవర్గాల్లో పార్టీ బలోపేత బాధ్యతలను మంత్రులకు అప్పగించింది. 17 నియోజకవ ర్గాల్లోనూ విజయం సాధించాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్.. తదితరులకు పార్లమెంట్ స్థానాల బాధ్యతలను అప్పగించారు. ఇక పోటీ చేసే అభ్యర్థుల ఎంపికే ఆలస్యం.

వ్యూహాత్మక ఎత్తుగడల్లో బీఆర్ఎస్

ఇటీవల ఎన్నికల్లో అధికారాన్ని చేజార్చుకున్న బీఆర్ఎస్ ఇక లోక్: సభ ఎన్నికల్లో కదం తొక్కటానికి సన్నద్ధమవుతోంది. అనారోగ్యంతో విశ్రాంతి తీసుకున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫిబ్రవరిలో ప్రజల ముందుకు వస్తారు. ఈ లోపు పార్లమెంటు స్థానాల్లో అభ్యర్థులను పార్టీ అగ్రనేతలు కేటీఆర్, హరీశ్రావు, కవిత.. తదితరులు పార్టీ నేతలతో సమీక్షలు జరుపుతున్నారు. నిజామాబాద్ ఎంపీ స్థానంలో ఎవరు పోటీ చేయాలనే అంశంపై సోమవారం సమీక్ష జరిపారు. కొత్త అభ్యర్థిని రంగంలోకి దించితే ఎలా ఉంటుందనే అశంపై చర్చ జరిగింది. పార్టీ నేతలు మాత్రం కవితను రంగంలోకి దించాలని అభ్యర్థించారు. ఇలా పార్లమెంటు నియోజకవర్గాల వారీగా బీఆర్ఎస్ కూలంకషంగా చర్చిస్తోంది.

బీజేపీ కసరత్తు..

తెలంగాణలో ఓటు బ్యాంకును పెంచుకున్న బీజేపీ లోక్ సభ ఎన్నికల్లో మరింత బలాన్ని పెంచుకోవాలని వ్యూహ రచన చేసింది. అంతర్గత కుమ్ములాటలను పక్కన పెట్టి అందరూ కలిసికట్టుగా పని చేయాలని బీజేపీ అగ్రనేత అమిత్ షా పిలుపు మేరకు బీజేపీలో మార్పులు వచ్చాయి. తాజాగా నియోజకవర్గాల ఇన్ చార్జ్లను బీజేపీ అధిష్టానం ప్రకటించింది. ఆదిలాబాద్ : పాయల్ శంకర్ (ఎమ్మెల్యే), పెద్దపల్లి : రామారావు పవార్ (ఎమ్మెల్యే), కరీంనగర్ : ధన్పాల్ స్యూర్య నారాయణ గుప్త (ఎమ్మెల్యే), నిజామాబాద్ : ఆలేటి మహేశ్వర్ రెడ్డి (ఎమ్మెల్యే), జహీరాబాద్ : వెంకట రమణ రెడ్డి (ఎమ్మెల్యే), మెదక్ : పాల్వాయి హరీష్ బాబు (ఎమ్మెల్యే), మల్కాజ్ గిరి : పైడి రాకేష్ రెడ్డి, (ఎమ్మెల్యే), సికింద్రాబాద్ : కె.లక్ష్మణ్ (ఎంపీ), హైదరాబాద్ : టి.రాజా సింగ్ (ఎమెల్యే), చేవెళ్ల : వెంకట నారాయణ రెడ్డి (ఎమ్మెల్యే), మహబూబ్ నగర్ : ఎన్.రామచందర్ రెడ్డి (మాజీ ఎమ్మెల్సీ), నాగర్ కర్నూల్ : మారం రంగారెడ్డి (మాజీ ఎమ్మెల్సీ), నల్గొండ :



చింతల రామచంద్ర రెడ్డి (మాజీ ఎమ్మెల్యే), భువనగిరి : ఎన్ ఎస్ ఎస్ ప్రభాకరరావు ( మాజీ ఎమ్మెల్సీ ), వరంగల్ : మర్రి శశిధర్ రెడ్డి ( మాజీ మంత్రి ), మహబూబా బాద్ : గరిక పాటి మోహన్ రావు (మాజీ ఎంపీ), ఖమ్మం : పొంగలేటి సుధాకర్ రెడ్డి (మాజీ ఎమ్మెల్సీ) నియమించించింది. వీరందరూ తమ పార్లమెంటు నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతమే కాదు, అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని బీజేపీ ఆదేశించింది.

అభ్యర్థుల వేటలో పార్టీలు

లోక్ సభ ఎన్నికలకు అధికార వైసీపీ, ఉమ్మడి ప్రతిపక్షం టీడీపీ, జనసేన కసరత్తులు ప్రారంభించాయి. అనేక మంది సిట్టింగ్ ఎంపీలను వైసీపీ పక్కన పెడుతోంది. కొందరు ఎంపీలను ఎమ్మెల్యే బరిలోకి దించుతోంది. విశాఖపట్నం ఎంపీని విశాఖ తూర్పు అసెంబ్లీ స్థానంలోనూ, రాజమండ్రి ఎంపీని అసెంబ్లీ స్థానంలోనూ దించగా.. ఏలూరు ఎంపీ పోటీ చేయనని ప్రకటించారు. నర్సాపురం ఎంపీ రఘురామ కృష్ణం రాజు ఏనాడో పార్టీకి దూరమయ్యారు. బందరు ఎంపీ బాలశౌరికి సీటు ఇస్తారో లేదో తేలలేదు. గుంటూరులో పోటీ చేయాలని లావు కృష్ణదేవరాయలను కోరారు. కానీ ఆయన వ్యతిరేకించారు. నర్సారావుపేటలోనే పోటీ చేస్తానని భీష్మించారు. ఇలా మార్పులు, చేర్పుల్లో వైసీపీ గుంపులు, చింపులు పడుతోంది.

టీడీపీలోనూ గలాట

జనసేన పొత్తుతో ఏపీలో అధికారంలోకి వస్తామని టీడీపీ గంపెడాశతో ఉంది. కానీ లోక్ సభ స్థానాల నిర్ణయంలో అష్టకష్టాలు పడుతోంది. ఏపీలో ముగ్గురు ఎంపీలు ఉంటే.. ఇద్దరు దూరమయ్యారు. విజయవాడ ఎంపీ కేశినేని నానిని పార్టీ పక్కన పెట్టింది. గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ తనకు తానుగా వైదొలిగారు. ఇక జనసేనతో పొత్తు కుదిరింది. రెండు సీట్లు జనసేనకు ఇవ్వటానికి టీడీపీ అంగీకరించింది. బీజేపీతో పొత్తుపై మీమాంశ తెగలేదు. బీజేపీ ఇప్పటికే 10 ఎంపీ సీట్లు అడుగుతోంది. ఏతావాతా టీడీపీ మిత్ర పక్షం ఇంకా సీట్ల సర్దుబాటులోనే ఉంది.

# దేశంలో బిజెపికి అనుకూల వాతావరణం



హైదరాబాద్,దేశంలో బీజేపీకి సానుకూలమైన వాతావరణం ఉందని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం నాడు కిషన్‌రెడ్డి సమక్షంలో నగరంలోని బీజేపీ కార్యాలయంలో ఉమ్మడి ఆదిలాబాద్, హైదరాబాద్ జిల్లాకు చెందిన వివిధ పార్టీల్లోని నేతలు, కార్యకర్తలు బీజేపీలో చేరారు. వారికి కాషాయ కండువా కప్పి పార్టీలోకి కిషన్‌రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి పోటీ లేదని.. మూడోసారి మోదీ ప్రభుత్వం రావడం ఖాయమని చెప్పారు. దేశ ప్రజలంతా మోదీ మరోసారి రావాలని కోరుకుంటున్నా రన్నారు. మోదీ నేతృత్వంలో దేశం అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని తెలిపారు. గత పదేళ్లలో అభివృద్ధి, సంక్షేమం మౌలిక వసతులు కల్పన అద్భుతంగా జరిగిందన్నారు. మోదీ నూతన భారతాన్ని నిర్మించారని.. దీంతో ప్రపంచంలో దేశ ఖ్యాతి పెరిగిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రధాని మోదీ దేశంలో ఉగ్రవాదాన్ని కట్టడి చేశారని తెలిపారు. పేదలకు ఉచిత బియ్యం అందిస్తున్న ఘనత మోదీ ప్రభుత్వాని దేనని చెప్పారు. కరోనాను కట్టడి చేసే వ్యాక్సిన్‌ను మోదీ ప్రపంచానికి అందించారన్నారు. పొదుపు సంఘాలకు 20 లక్షల రుణాలు అందించిన ఘనత మోదీ ప్రభుత్వానిదేనని చెప్పారు. ప్రాంతీయ, కుటుంబ అవినీతి పార్టీలు ఫ్రంట్ పెట్టి పగటి కలలుకంటున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి కాదు.. అవినీతి లేని స్థిరమైన మోదీ ప్రభుత్వాన్నే ప్రజలు కోరుకుంటున్నారని.. మరోసారి దేశంలో బీజేపీ ప్రభుత్వమే వస్తుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## వందేభారత్‌కు సంక్రాంతి రద్దీ

న్యూఢిల్లీ,సంక్రాంతి పండుగ సందర్భంగా వందే భారత్ రైళ్లకు డిమాండ్ పెరగనుంది. సమయం దృష్ట్యా త్వరగా వెళ్లాలనుకునే ప్రయాణికులు వందేభారత్ రైళ్లలో ప్రయాణిస్తుంటారు. దీంతో పండుగకి వీటికి ఫుల్ డిమాండ్ పెరుగుతుంది. ఈ క్రమంలో రద్దీకి తగ్గట్టు సంక్రాంతికి వందేభారత్ కోచ్ లు పెంచుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. అంతేగాకుండా రద్దీ దృష్ట్యా పండుగకి దక్షిణమధ్య రైల్వేలో 115 స్పెషల్ ట్రైన్స్ నడుస్తాయని తెలిపింది. సికింద్రాబాద్ మెయిన్ జంక్షన్ లో పండుగ సందర్భంగా అడిషనల్ స్టాఫ్ తో సెక్యూరిటీని ఏర్పాటు చేయనున్నారు. సికింద్రాబాద్, హైదరాబాద్, లింగంపల్లి, కాచిగూడ, ప్రధాన రైల్వే స్టేషన్స్ నుంచి స్పెషల్ రైళ్లు నడవనున్నాయి. జనవరి 7 నుంచి 20 వరకు సౌత్ సెంట్రల్ పరిధిలో ఈ రైళ్లు నడుస్తాయి.

# మహిళల ఉచిత బస్ ప్రయాణంలో ఇబ్బందులు

హైదరాబాద్, టీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికులు ఒరిజనల్ ఆధార్ ఉంటేనే అనుమతిస్తామని ఆర్టీసి మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. నకలు లేదా జిరాక్స్ కాపీలు కాకుండా ఒరిజినల్ గుర్తింపు పత్రాలు చూపించాలని సజ్జనార్ ఆదేశించారు. ఒరిజినల్ గుర్తింపు కార్డులను చూపించాలని పదేపదే చెబుతున్నప్పటికీ కొంతమంది తమ స్మార్ట్ ఫోన్‌ల ఫొటోకాపీలు, కలర్ జిరాక్స్‌లను చూపిస్తున్నారని యాజమాన్యం దృష్టికి వచ్చిందన్నారు. దీనివల్ల సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని, ప్రయాణ సమయం కూడా పెరుగుతోందని ఎక్స్‌లో రాసుకొచ్చారు. మహాలక్ష్మి పథకం కింద బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని తెలంగాణ మహిళలకు వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల మహిళలు మాత్రం డబ్బు చెల్లించి విధిగా టికెట్ తీసుకుని, తమకు సహకరించాలని కోరారు. అడ్రస్ ప్రూఫ్ లేని పాన్ కార్డును ఉచిత ప్రయాణానికి ఉపయోగించలేరని సజ్జనార్ పేర్కొన్నారు. ఐడీ కార్డ్‌లో ప్రయాణికుల స్పష్టమైన ఫొటో, వారి చిరునామా రుజువు ఉండాలని కూడా చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు ఈ పథకానికి వర్తిస్తుందన్న ఆయన.. పాన్ కార్డుకు చిరునామా లేనందున ఉచిత ప్రయాణాని కి చెల్లుబాటు కాదని ఎక్స్‌లో తెలిపారు. జీరో టిక్కెట్‌ను జారీ చేయడం ప్రాముఖ్యతపై స్పందించిన ఆయన.. జారీ చేసిన జీరో టిక్కెట్ల సంఖ్య ఆధారంగానే రాష్ట్ర ప్రభుత్వం టీఎస్ఆర్టీసీకి డబ్బు ఇస్తుందని చెప్పారు.



మహిళలు జీరో టికెట్ లేకుండా ప్రయాణం చేస్తే సంస్థకు నష్టమని, కావున ప్రతి మహిళ కూడా జీరో టికెట్ తీసుకోవాలని సజ్జనార్ సూచించారు. టిక్కెట్టు తీసుకోకుండా ప్రయాణిస్తే.. చెకింగ్‌లో గుర్తిస్తే సిబ్బంది ఉద్యోగానికే ప్రమాద వస్తుందని.. జీరో టికెట్ తీసుకోవడానికి నిరాకరిస్తే రూ.500 జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com